# చైతన్యరథం

సోమవారం 20 ఏప్రిల్ 2026


# Happy Birthday

# పెద్దాయన!

ఎన్ని కష్టాలు ఎదురైనా...
కాలంతో పోటీపడుతూ...
అలుపెరగని మీ పోరాటం...
మాకు మార్గదర్శకం...
సవాళ్లకు ఎదురెళుతూ...
5కోట్ల ఆంధ్రుల కోసం...
మీరు పడుతున్న ఆరాటం...
యువతరానికి ఆదర్శం...
కిందపడిన ప్రతిసారీ...
రెట్టించిన ఉత్సాహంతో...
ఉవ్వెత్తున లేచే కెరటంలా...
మీ పయనం అపూర్వం...
రేపటితరం భవిత కోసం...
నిండు నూరేళ్లు మీరు...
ఆయురారోగ్యాలతో...
వర్ధిల్లాలి పెద్దాయన...!

**తెలుగుదేశం కుటుంబం**



చైతన్యరథం
సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు





చంద్రన్న పుట్టినరోజు
ప్రత్యేక సంచిక
లోపలి పేజీలలో

● మహా నేత.. మహా దాత



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి 76వ జన్మదినం సందర్భంగా రూ.76 లక్షల విరాళాన్ని అన్న క్యాంటీన్ల నిర్వహణకు అందిస్తోన్న చంద్రబాబు సతీమణి భువనేశ్వరి.

## అమ్మను తలపిస్తోన్న
# అన్న క్యాంటీన్ల సేవలు

- లక్షలాది పేదల కడుపునింపే మహోన్నత కార్యక్రమం
- రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో గౌరవ భోజనం
- ప్రభుత్వానికి ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి ప్రశంస
- చంద్రబాబు జన్మదినం సందర్భంగా భారీ విరాళం
- అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల ఇచ్చిన భువనేశ్వరి
- నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం
- భువనమ్మ విరాళాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

2

## అన్న క్యాంటీన్‌లో నేడు సీఎం దంపతుల అల్పాహారం

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఉదయం 9.30 గంటలకు విజయవాడ నగరంలోని పటమట అన్నక్యాంటీన్‌కు వెళ్లి అల్పాహారం తీసుకోనున్నారు. నేడు (ఏప్రిల్ 20న) ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్‌ల ఒక రోజు ఖర్చు రూ.76 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ విరాళం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో సోమవారం ఉచితంగా ఆహారం అందించనున్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని అన్న క్యాంటీన్లలో మూడుపూటలా సోమవారం అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వయంగా ముఖ్యమంత్రి కూడా తన పుట్టినరోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరితో కలిసి పటమట హైస్కూల్ రోడ్డులోని రైతు బజార్ దగ్గరున్న అన్నక్యాంటీన్‌లో అల్పాహారం తీసుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్న క్యాంటీన్లలో అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అవ్వనున్నారు.

# జయహో.. చంద్రబాబు!

రాష్ట్రం పండుగ చేసుకోవడానికి సమాయత్తమైంది. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తెలుగు ప్రజలతో అనిర్వచనీయ అనుబంధాన్ని పెంచుకున్న చంద్రబాబు పుట్టిన రోజు –తమకు పండుగ రోజనే భావిస్తున్నారు రాష్ట్ర ప్రజలు. "సేవే జీవితం.. అభివృద్ధే లక్ష్యం" –ఇది చంద్రబాబు ఆత్మ నినాదం. "రాజకీయాలు అధికారం కోసం కాదు.. ఆంధ్ర ప్రజల సుఖ సమృద్ధుల కోస"మని గుండెలపై చేయి వేసుకుని ప్రకటించుకున్న మహానేత –అర్ధశతాబ్ద రాజకీయ ప్రయాణంలో ఆచరించిందీ, అనుసరించిందీ అదే! హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చి హైటెక్ సిటీ నిర్మించినా.. ఈ–సేవ ద్వారా భారతదేశంలో మొదటి డిజిటల్ పాలన అందించినా.. రైతుల త్యాగఫలాల నేలమీద 'అమరావతి' అద్భుత సృష్టిని ఆవిష్కరిస్తున్నా.. పోలవరం ప్రాజెక్టు పురోగతిని పరుగులు పెట్టిస్తున్నా.. ప్రపంచ బ్యాంకు గుర్తింపు పొందిన సంస్కరణలు తీసుకొచ్చినా.. విధ్వంస పాలకుల చేతిలో చిక్కి శల్యమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నా.. స్వర్ణాంధ్ర విజన్–2047 దీర్ఘ ప్రణాళికకు దార్శనికుడే అయినా –'నేను పాలకుడిని కాదు, సేవకుడినే'నని అత్యంత వినయంగా ప్రకటించుకున్న శకపురుషుడు చంద్రబాబు. నిరంతరం 'రాష్ట్రాభివృద్ధి.. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి' తపనపడే మహానేతను –పదికాలాలు గుండెల్లో పొదువుకోవడమే.. దార్శనికుడికి మనమివ్వగలిగే గొప్ప బహుమానం. జయహో.. చంద్రన్నా!!

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు వెళ్లనున్నారు. ఈనెల 20, 21 తేదీల్లో తమిళనాడులోని కోయంబత్తూరు, హోసూరు, తల్లి, ఆవడి, మధురైలలో ఎన్డీఏ పక్షాల అభ్యర్థుల తరపున సీఎం ప్రచారం నిర్వహిస్తారు.

## తమిళనాట సీఎం ఎన్నికల ప్రచారం

3

## భూగర్భజలం పెరిగితే..
# విద్యుత్ భారం తగ్గుతుంది!

- 'జలధార- జలహారతి' దిశానిర్దేశంలో సీఎం చంద్రబాబు
- కార్యక్రమం అమలుపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులు వివరించిన అధికారులు
- జలధారకు నోడల్ అధికారిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్
- అధికారిగా నియమిస్తున్నట్లు ప్రకటించిన సీఎం చంద్రబాబు

భూగర్భ జలాలు పెరిగితే రాష్ట్రంపై విద్యుత్ భారం తగ్గుతుందని, ఆమేరకు ఆ నిధులను మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించవచ్చని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 'జలధార –జలహారతి' అమలుతీరును ఆదివారం టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించిన సీఎం చంద్రబాబు.. జలధారకు సంబంధించి ప్రతీ మండల నోడల్ ఆఫీసర్లు కీలకంగా వ్యవహరించాలని సూచించారు.

2

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. చీరాలలో జెట్ స్కీ, విహంగ్ అడ్వెంచర్స్‌ను ప్రారంభించిన మంత్రి.. రక్షణ విషయంలో టూరిస్టులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



8

# రాష్ట్ర.. దేశ.. ప్రజా సంపద చంద్రన్న

చంద్రబాబు జీవితం నుండి స్ఫూర్తి పొంది వర్తమాన, భవిష్యత్తుతరాలు ఎలా లబ్ధి పొందాలి?, తెలుగువారు ప్రపంచంలో అగ్రస్థానానికి ఎలా చేరుకోవాలి?

ఏపీజే అబ్దుల్ కలాం సందేశాల నిలువెత్తు రూపం మన చంద్రన్న

*If you want to shine like a sun, first burn like a sun*
*If you fail, never give up because F.A.I.L means*
*First Attempt In Learning*

" పెద్ద పెద్ద కలలు కనండి–వాటి సాకారానికి అహర్నిశలు శ్రమించండి"

3

# అమ్మను తలపిస్తోన్న అన్న క్యాంటీన్ల సేవలు

- లక్షలాది పేదల కడుపునింపే మహోన్నత కార్యక్రమం
- రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో గౌరవ భోజనం
- ప్రభుత్వానికి ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి ప్రశంస
- చంద్రబాబు జన్మదినం సందర్భంగా భారీ విరాళం
- అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల ఇచ్చిన భువనేశ్వరి
- నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచిత భోజనం
- భువనమ్మ విరాళాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నంపెట్టే అమ్మను తలపిస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్ల సేవలు ఎంతో మన్నన పొందాయని... లక్షలాది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయమని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో ప్రభుత్వం గౌరవంగా పేదలకు భోజనం అందిస్తోందని అన్నారు. ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళంగా అందించారు. ఈమేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో చెక్‌ను అన్న క్యాంటీన్ సీఈవోకు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినమైన ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో పూర్తి ఉచితంగా భోజనం అందించాలని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కడుపునింపే అన్న క్యాంటీన్లకు విరాళమివ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భువనేశ్వరి అన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతారణంలో అన్న క్యాంటీన్లలో పౌష్టికాహారం అందించడం గొప్ప విషయమని ఆమె అభిప్రాయపడ్డారు. రోజువారీ కూలీలు, పేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ది పొందుతున్నారని.. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని భువనేశ్వరి స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్లకు ఆర్థికంగా చేయూతనిచ్చి స్ఫూర్తి నింపేందుకు అంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడంకంటే సంతృప్తి ఏముంటుదని వ్యాఖ్యానించిన భువనేశ్వరి.... తాను పలు సందర్భాల్లో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కలిగిన సంతృప్తిని, ప్రజల స్పందనను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా 12 ఏళ్లుగా ప్రతీ ఏటా తిరుమలలో అన్న ప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్థావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి.... అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఈ ఏడాది మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానమంటూ వ్యాఖ్యానించారు. తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి రూ.76 లక్షల విరాళమిచ్చిన తన సతీమణి భువనేశ్వరిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప కార్యక్రమంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. తిరుమలలో భక్తుల సహకారంతో నాలుగు దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోంది. అలాగే ప్రముఖ దేవాలయాల్లోనూ అన్నదానం నిర్వహిస్తున్నాం. పేదలకు రూ.5లకే కడుపునింపే అన్న క్యాంటీన్ సేవలను మరింత విస్తరించాలి. నాణ్యతను పాటించడంతో పాటు.. పవిత్రంగా, గౌరవంగా, పరిశుభ్రంగా ఆహారం అందించే కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి విరాళాలివ్వాలి. పుట్టిన రోజు, పెళ్లి రోజు సహా తమకు నచ్చిన రోజు భోజనాలకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలి. ఇదొక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్‌ను సృష్టించాలి' అని చంద్రబాబు ఆకాంక్షించారు.

## భూగర్భజలం పెరిగితే..
# విద్యుత్ భారం తగ్గుతుంది!

- 'జలధార- జలహారతి' దిశానిర్దేశంలో సీఎం చంద్రబాబు
- కార్యక్రమం అమలుపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులు వివరించిన అధికారులు
- జలధారకు నోడల్ అధికారిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్
- అధికారిగా నియమిస్తున్నట్లు ప్రకటించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): భూగర్భ జలాలు పెరిగితే రాష్ట్రంపై విద్యుత్ భారం తగ్గుతుందని, ఆమేరకు ఆ నిధులను మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించవచ్చని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 'జలధార -జలహారతి' అమలుతీరును ఆదివారం టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించిన సీఎం చంద్రబాబు.. జలధారకు సంబంధించి ప్రతీ మండల నోడల్ ఆఫీసర్లు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అర్బన్ మండలాల్లో కూడా నోడల్ అధికారులు పటిష్టంగా పర్యవేక్షించాలని, నీటి సంరక్షణ- నీటి భద్రత విషయంలో అన్నమయ్య జిల్లా మోడల్ రాష్ట్రవ్యాప్తంగా అమలు కావాలని ఆదేశించారు. జలధార కార్యక్రమాన్ని సవాల్‌గా తీసుకుని పని చేయాలని, భారీ వర్షాలు పడినా నీటి ముంపు లేకుండా ఉండేలా కాల్వలు, చెరువుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో చెరువులన్నీ నింపేలా చర్యలు తీసుకోవాలని, పశ్చిమ గోదావరి జిల్లాలో డ్రెయిన్లను బాగు చేసే అంశంపై ఫోకస్ పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందని, విద్యుత్ భారం తగ్గితే... వేరే కార్యక్రమాలకు ఆ నిధులను వినియోగించుకోవచ్చని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఉన్న పుష్కరిణులకు నీటి లభ్యత కల్పించేలా జలధార కార్యక్రమం చేపట్టాలని, దేవాలయాల పుష్కరిణుల్లో నీటిని నింపేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. జలధార-జలహారతిలో ప్రజల్ని భాగస్వాములను చేయాలని, జలధార పనుల ప్రభావం ఏమేరకు ఉంటుందో విశ్లేషించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## పారదర్శకంగా ఉంటున్నాం...
# ప్రజలకు వాస్తవాలు చెబుదాం

- టీడీపీ శిక్షణా తరగతులతో లీడర్-కేడర్ మధ్య ఎమోషనల్ కనెక్టివిటీ
- పార్టీ ముఖ్యనేతల టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- ఈనెల 29న పార్టీ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

అమరావతి (చైతన్య రథం): ప్రజలకు సంక్షేమం, ప్రభుత్వ సేవలు, రాష్ట్రాభివృద్ధి విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని... కానీ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ సందర్భంలో వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుబాటులోవున్న ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈమేరకు తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నా... వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూనే ప్రజలకు సంక్షేమం-అభివృద్ధి అందించే విషయంలో రాజీ పడకుండా పరిపాలన సాగిస్తున్నామని సీఎం అన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కొందరు ప్రభుత్వం మీద.. కూటమి పార్టీలమీద అబద్దాలాడుతూ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా.. వివిధ వ్యక్తులద్వారా చేరవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిస్తే... వాళ్లే విశ్లేషించుకుంటారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. పరిపాలన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పగలిగితే... ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని చెప్పారు. మొన్నటి ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎంతగా కూటమి పార్టీలను అణగదొక్కే ప్రయత్నం చేసినా... ప్రజలకు వాస్తవాలు తెలుసు కాబట్టి అద్భుతమైన విజయాన్ని అందించారని గుర్తు చేశారు. ప్రజలకు వాస్తవాలను తెలియచేయడమనేది ప్రధాన బాధ్యతనే విషయాన్ని గుర్తించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇక టీడీపీ నిర్వహిస్తోన్న ట్రైనింగ్ క్లాసులతోపాటు, కాఫీ కబుర్లువంటి కార్యక్రమాల ద్వారా లీడర్-కేడర్ మధ్య ఎమోషనల్ బాండింగ్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. శిక్షణకు వచ్చే కార్యకర్తలకు పార్టీ ధోరణి, సిద్ధాంతాలను వివరించడంతోపాటు... క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే వీలు కలుగుతోందని సీఎం చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధివంటి అంశాల్లో పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమం కోసం... వారి అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తోన్న వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంట్లో భాగంగా ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్ తెస్తున్నామని చెప్పారు. ఈనెల 29న పార్టీ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి నేతలు తెలిపారు. మహానాడు నిర్వహణకు సంబంధించిన కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు పార్టీ నేతలు వివరించారు.



# తమిళనాట ఎన్నికల ప్రచారానికి సీఎం చంద్రబాబు

## కోయంబత్తూరు, హోసూరు, తళ్లి, అవడి, మధురైలలో 20, 21 తేదీల్లో ఎన్నికల ప్రచారం

అమరావతి (చైతన్య రథం): ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు వెళ్లనున్నారు. ఈనెల 20, 21 తేదీల్లో తమిళనాడు లోని కోయంబత్తూరు, హోసూరు, తళ్లి, అవడి, మధురైలలో ఎన్డీఏ పక్షాల అభ్యర్థుల తరపున సీఎం ప్రచారం నిర్వహిస్తారు. సోమవారం ఉదయం అమరావతి నుంచి కోయంబత్తూరు బయల్దేరి వెళ్లనున్న ముఖ్యమంత్రి... మధ్యాహ్నం ఒంటి గంటకు కోయంబత్తూరులో నిర్వహించే ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారు. అనంతరం హోసూరు నుంచి తళ్లి చేరుకుని సాయంత్రం 4.45 గంటలకు ప్రచార ర్యాలీకి హాజరవుతారు. రాత్రికి చెన్నై చేరుకుని ఆవడిలో జరుగనున్న రోడ్ షోలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. సోమవారం రాత్రికి అక్కడే బస చేయనున్న సీఎం చంద్రబాబు... 21న ఉదయం చెన్నైనుంచి బయలుదేరి మదురై చేరుకుంటారు. మదురై సమీపంలోని సాత్తూర్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు వివిధ సామాజిక వర్గాల నేతలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం 3 గంటలకు సాత్తూర్‌లోనే ఎన్డీఏ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 5.15 గంటలకు మదురైనుంచి హైదరాబాద్‌కు వెళ్తారు.



# రాష్ట్ర.. దేశ.. ప్రజా సంపద చంద్రన్న

- పేదల పెన్నిధి మన చంద్రన్న
- నందమూరి ఆశయ ఆచరణ చంద్రన్న
- 2029లో గెలిపించడమే చంద్రన్నకు మనమిచ్చే జన్మదిన కానుక




చంద్రబాబు జీవితం నుండి స్ఫూర్తి పొంది వర్తమాన, భవిష్యత్తులను ఎలా లబ్ధి పొందాలి?, తెలుగువారు ప్రపంచంలో అగ్రస్థానానికి ఎలా చేరుకోవాలి?

ఏపీజే అబ్దుల్ కలాం సందేశాల నిలువెత్తు రూపం మన చంద్రన్న

"If you want to shine like a sun, first burn like a sun"

"If you fail, never give up because F.A.I.L means"

First Attempt In Learning

***"పెద్ద పెద్ద కలలు కనండి-వాటి సాకారానికి అహర్నిశలు శ్రమించండి"***

కలాంగారిపై సందేశాలకు మన చంద్రన్న సజీవ రూపం. సైకోయిజం వక్రమార్గాలు విడనాడి యువత చంద్రన్న చూపే సక్రమమైన దారిలో పయనించేవారు చరిత్రలో నిలుస్తారు.

"సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు" అన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తున్నాడు చంద్రన్న. అందుకోసం సమాజాన్ని, ప్రజల్ని ఉన్నత స్థితికి చేర్చే బ్రహ్మాస్త్రం విద్య అని భావించారు. అందుకే కిలోమీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక మాధ్యమిక పాఠశాల, ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల, ప్రతి మండలానికి ఒక ఇంటర్ కళాశాల, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక ఇంజనీరింగ్ కళాశాల, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలను ఉమ్మడి రాష్ట్రంలో స్థాపించారు. 9 డీఎస్సీల ద్వారా 2 లక్షలమంది ఉపాధ్యాయుల్ని నియమించారు. అందుచేతనే నేడు ప్రతి నలుగురు ఎన్నారైలలో ఒక తెలుగు బిడ్డ ఉన్నారు. రైతులు, పేదల బిడ్డలు కూడా నేడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, ప్రొఫెషనల్స్‌గా రాణిస్తున్నారు. తెలుగు ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వ్యాపింపచేశారు. విద్యా మంత్రిత్వ శాఖ అనేక సవాళ్లతో కూడుకున్నది. అయినా తాత, తండ్రి ఆశయాల కొనసాగింపు కోసం నారా లోకేష్ ఈ బరువు బాధ్యతలు తలకెత్తుకున్నారు. పిల్లలందరికీ 'తల్లికి వందనం' ఇచ్చారు. తొలి ఏడాది డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ నియామకాలు చేశారు. ఇంటర్ విద్యార్థులకు రద్దు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టారు.

మానవ వికాసానికి విద్య తర్వాత విద్యుత్ వెలుగులు ముఖ్యం. చంద్రన్న 1995లో సీఎం అయ్యే నాటికి కరెంట్ లేని పల్లెలు కోకొల్లలు. వ్యవసాయ మోటార్లకు రాత్రిపూట కరెంటు వేయడానికి వెళ్తూ పాము కాటుకు వందలాది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. కరెంట్ కోతలూ అధికం. విద్యుత్ సంస్కరణలు చేపట్టి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణం చేశారు. ఈనాడు రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఇంచుమించు 20,000 మెగావాట్లు ఉండగా.. అందులో చంద్రన్న పాలనలో స్థాపించింది 15,000 మెగావాట్లుగా ఉంది. గత పాలకులు విద్యుత్ రంగాన్ని లూటీకి వనరులుగా చేసుకున్నారు. నేడు చంద్రన్న విద్యుత్ చార్జీల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు.

కాకతీయులు, శ్రీకృష్ణదేవరాయలు, ఎన్టీఆర్, చంద్రన్నే తెలుగువారికి నిజమైన భగీరథులు. నేడున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, చెక్ డ్యాములు, డ్రిప్ ఇరిగేషన్ సింహభాగం చంద్రన్న చలవే.

– నేడు రాష్ట్రంలో 18 ప్రభుత్వ, మరో 18 ప్రైవేటు.. మొత్తం 36 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఇందులో అధిక భాగం స్థాపించింది చంద్రన్నే. ఇన్ని కాలేజీలు స్థాపించడంవల్ల పేద, మధ్య తరగతి బిడ్డలు డాక్టర్లు కాగలిగారు. డాక్టర్ల సేవలు రాష్ట్రంలో పెరిగాయి. 2014-19 చంద్రన్న పాలనలో నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య-ఆరోగ్య ప్రమాణాల్లో ఏపీ నాలుగవ స్థానంలో ఉంది. అది 2019-24 మధ్య జగన్ పాలనలో 10వ స్థానానికి పడిపోయింది.

సామాజిక న్యాయం: పేదలు సొంత కాళ్లపై ఎదిగే పథకాలను ప్రవేశపెట్టారు చంద్రన్న. విదేశీ విద్య, డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్‌లాంటి ఉద్యోగాల కల్పన, ఇన్నోవా పథకంలాంటి స్వయం ఉపాధి (డ్రైవర్‌ను ఓనర్‌ను చేసే) పథకం, స్కిల్ డెవలప్‌మెంట్, పారిశ్రామిక, వ్యాపార రాయితీలు, గనులు, మద్యం షాపులు, పారిశ్రామిక పార్కుల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఆదరణ ద్వారా వృత్తిదారులకు ఆధునిక పరికరాలు ఆధునీకరించారు. భూమి కొనుగోలు పథకాలు, గేటెడ్ కమ్యూనిటీ వసతులతో టిడ్కో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇలా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు సొంత కాళ్లపై ఎదిగే పథకాలు ప్రవేశపెట్టారు మన చంద్రన్న. పేదలు తమ సొంత కాళ్లపై ఎదిగేే పై పథకాలను నీరుగార్చారు జగన్. తన మోచేతి నీళ్లపై ఆధారపడే నవ మోసాల పథకాలు పెట్టారు.

**మహిళా సాధికారత:**

విద్య, ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ అమలు చేశారు. డ్వాక్రా ద్వారా కోటిమందికి పైగా మహిళలకు సాధికారత ఇచ్చారు. అంగన్వాడీ, ఆశాలకు అధికంగా జీతాలు పెంచింది చంద్రన్నే. మహిళా పోలీసు, కండక్టర్ ఉద్యోగాలు కల్పించారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కోసం 1996 నుండి విశేష కృషి చేస్తున్నారు. ఇలా మహిళా సాధికారతకు ఎన్నో చేశారు.

**మౌలిక రంగాల అభివృద్ధి:**

నెల్లూరు-చెన్నై జాతీయ రహదారిని దేశంలో ప్రథమంగా నిర్మించడంలో కీలక పాత్ర. ఈ విజయ గాథ ఇతర జాతీయ, రాష్ట్ర రహదారుల విశేష ప్రగతికి దోహదపడింది. రాష్ట్ర రహదారుల్లో సింహభాగం చంద్రబాబు నిర్మించినవే. అలాగే పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వేలు రాష్ట్రంలో అభివృద్ధి చేయడమైంది. టెలికాం, కంప్యూటర్ సాంకేతిక ప్రగతిలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణం నుండి సుమారు 30 లక్షల మంది సైబరాబాద్‌లో ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారంటే అది చంద్రన్న విజన్ 2020 ఫలితం. నాటి జినోమ్ వ్యాలీ నుండి నేటి క్వాంటమ్ వ్యాలీ వరకు ఆయన ముందుచూపు (విజన్) ఫలితాలే. స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా ఏపీ తలసరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచడం ఆయన సంకల్పం. 2004లో చంద్రన్న పాలన కొనసాగి ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల కేంద్రాలు 23 మినీ సైబరాబాద్‌లై ఉండేవి. 2019లోనైనా చంద్రన్న పాలన కొనసాగి ఉంటే ఈపాటికి పోలవరం, నదుల అనుసంధానం పూర్తై, కరవురహిత రాష్ట్రం ఏర్పడి ఉండేది. అలాగే ప్రజా రాజధాని అమరావతి కూడా ఈపాటికి పూర్తై 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగ కల్పవృక్షంగా నిలిచి ఉండేది. వైసీపీ సైకోల విద్వేష, ఫేక్ ప్రచారాలవల్ల సుస్థిర ప్రభుత్వం లేనందున రాష్ట్రం నష్టపోయింది.

**ప్రజా సంపద చంద్రన్న:**

దక్షిణాది రాష్ట్రాలలో ఏపీలో అన్నిరకాల సహజవనరులు ఎక్కువ. నైపుణ్య మానవ వనరులూ ఎక్కువ. దక్షిణాదిలో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులో మొదటిస్థానంలో ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు. అయినా తలసరి ఆదాయంలో దక్షిణాదిలో ఏపీ చివరిస్థానంలో ఎందుకుంది? గుజరాత్‌లాగా సుస్థిర ప్రభుత్వం లేనందునే ఏపీకి ఈ దుస్థితి వచ్చింది. జగన్ సైకోలు కుల, మత, ప్రాంతీయ విద్వేషాల రెచ్చగొట్టడంవల్ల తరచూ అధికార మార్పిడి జరుగుతోంది. తద్వారా విధ్వంసం జరుగుతోంది. విధ్వంసం నుండి పునర్నిర్మాణం ఒక దశకు చేరేలోపు అధికార మార్పిడివల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోతోంది. కనుక 2029లో ఈ పొరపాటు జరగకూడదు. సైకోల కుల, మత, ప్రాంతీయ చిచ్చులను, కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. 2029లో కూటమిని గెలిపించుకోవాలి. స్వర్ణాంధ్ర-2047 సంకల్పం సాధించుకోవాలి. అదే చంద్రన్నకు మనం ఇవ్వాల్సిన నిజమైన 77వ జన్మదిన కానుక.

చైతన్యరథం

# అవిశ్రాంత శ్రామికుడు

# చంద్రన్న



కొన్ని జన్మలు వ్యక్తుల కోసం కాదు, ఒక జాతి భవిష్యత్తు కోసం, వ్యవస్థల పునరుజ్జీవం కోసం ఉద్భవిస్తాయి. కటిక చీకటి కమ్ముకున్న తరుణంలో ఆశాకిరణంలా, గాడితప్పిన రాష్ట్రాన్ని ఆదుకునే ఆపద్బాంధవుడిలా చరిత్ర ఎంచుకున్న అరుదైన నాయకుడు నారా చంద్రబాబునాయుడు.

గత పాలకుల చేతుల్లో జరిగిన విధ్వంసం నుంచి, ఆర్థిక సంక్షోభం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెమ్మదిగా కోలుకుంటోందంటే.. మళ్లీ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ఊపిరి పోసి రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టాలెక్కిస్తున్నారంటే... దానికి కారణం రాష్ట్రంలో కూటమికి నాయకత్వం వహిస్తున్న ఈ దార్శనికుడి అలుపెరగని శ్రమే. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలు ఎదుర్కొన్నా... ప్రజలపై ఆయనకున్న మమకారం, రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టాలనే తపన ఏనాడూ చెక్కుచెదరలేదు. ఒక నిజమైన నాయకుడి జన్మదినం కేవలం క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదు... అది రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని, యువతకు భవిష్యత్తుపై భరోసా ఇచ్చే ఒక పండుగ. ఏడు పదుల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా శ్రమిస్తూ జాతికి దిక్సూచిలా నిలిచిన ఆ కర్మయోగి పుట్టినరోజు నేడు. ఆయన వ్యక్తిత్వపు లోతులను, ఏపీకి పూర్వవైభవం తీసుకురావడానికి ఆయన చేస్తున్న అహరహ పోరాటాన్ని అక్షరబద్ధం చేసే ఓ చిరు ప్రయత్నమే ఈ కథనం...

## తెలుగు జాతిని సగర్వంగా నిలిపిన సీబీఎన్

చరిత్రను చదివేవారు కొందరైతే... చరిత్రను సృష్టించి, దీపస్తంభంలా నిలిచేవారు బహు కొద్దిమంది మాత్రమే ఉంటారు. ఆ కొద్దిమంది అరుదైన నాయకుల జాబితాలో అగ్రభాగాన నిలిచే పేరు ‘ నారా చంద్రబాబునాయుడు’. సీబీఎన్ అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదు, ఒక వ్యక్తి అంతకంటే కాదు... ఆయన ఐదు కోట్ల ఆంధ్రుల నమ్మకానికి ప్రతీక. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది తెలుగువారికి ఒక చెరగని ‘బ్రాండ్’. నవ్యాంధ్రకు ఆయనో భరోసా... అభివృద్ధికి ఆయనో కేరాఫ్ అడ్రస్. ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన సాగించినప్పుడు ఆయన వేసిన ఐటీ పునాదుల వల్లే ఈనాడు ‘తెలుగువాడు’ ప్రపంచపటంపై సగర్వంగా తలెత్తుకుని జీవిస్తున్నాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తీ లేదు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించగల దార్శనికుడు (Visionary), భావితరాలకు భవిష్యత్తును చూపే ఒక మార్గదర్శి ఆయన.

## ఆటుపోట్లను తట్టుకుంటూ...

చంద్రబాబు రాజకీయ ప్రస్థానం ఏమీ పూలపాన్పు మీద మొదలుకాలేదు. ఆయనకు వెండి స్పూన్‌తో జన్మించిన నేపథ్యం లేదు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో పచ్చని పొలాల మధ్య మట్టి వాసన తెలిసిన ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన పల్లెటూరి బిడ్డ ఆయన. పలకాబలపం పట్టుకుని మైళ్ల కొద్దీ నడిచి వెళ్లి చదువుకున్న ఒక సాధారణ విద్యార్థి స్థాయి నుంచి... ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి దేశ రాజకీయాల గమనాన్నే శాసించే స్థాయికి ఎదిగారంటే దాని వెనుక ఎవరికీ సాధ్యం కాని అంతులేని కృషి, చెక్కుచెదరని పట్టుదల ఉన్నాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చి కేవలం తన స్వయంకృషితో, తనదైన మార్క్‌తో జాతీయ రాజకీయాల్లో సైతం కీలక పాత్ర పోషించిన ఆయన జీవిత ప్రయాణం... ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా నేటి యువతరానికి ఒక జీవన పాఠ్య పుస్తకం. ఏడు పదుల వయసులోనూ కడగండ్ల పాలైన రాష్ట్రాన్ని కాపాడేందుకు ఆనాడు అలుపెరగని పోరాటం చేసి, నేడు మళ్లీ ముఖ్యమంత్రిగా ఏపీని ప్రగతి పథంలో నడుపుతున్న కర్మయోగి ఆయన.

## ఓటమికి ఎదురొడ్డి నిలబడిన ధీరోదాత్తుడు

నిఖార్సయిన నాయకుడి లక్షణం గెలుపులో కాదు ఓటమిలో కనబడుతుంది. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబునాయుడు  పూలపాన్పుల కన్నా ముళ్లబాటనే ఎక్కువగా నడిచారు. ఎన్నో రాజకీయ కుట్రలు, నమ్మకద్రోహాలు, వ్యక్తిగత దూషణలు, కనీవినీ ఎరుగని అవమానాలు... ఇవేవీ ఆయన అడుగులను నిలువరించలేకపోయాయి. సంక్షోభం వస్తే సామాన్యులు భయపడతారు. కానీ చంద్రబాబు ఆ సంక్షోభాలనే శాసించి అవకాశాలుగా మలచుకున్నారు. రాష్ట్రం కోసం అహర్నిశలూ శ్రమించిన ఆ పెద్దాయనను ఏడు పదుల వయసులో అక్రమ కేసులతో జైలుపాలు చేసినప్పుడు ప్రతి తెలుగు హృదయం కన్నీరు పెట్టింది. ఆయన వయసును, పాతికేళ్ల పరిపాలనా అనుభవాన్ని, దశాబ్దాల సేవలను సైతం గౌరవించకుండా జరిగిన ఆ అవమానం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం. కానీ ఆ కష్టకాలంలోనూ ఆయన కుంగిపోలేదు. తన కళ్ల ముందు నాశనమైపోతున్న ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తు కోసం ఆ అవమానాలన్నింటినీ దిగమింగారు.

## పడిలేచిన కడలి తరంగంలా...

నిప్పును ఎవరూ అణచివేయలేరు అన్నట్లుగా, జైలు గోడల మధ్య నుంచి వజ్ర సంకల్పంతో బయటకు వచ్చారు. బూడిదలోంచి తిరిగి ప్రాణం పోసుకుని ఎగిరే “ఫీనిక్స్ పక్షి”లా రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ముందుకు వచ్చారు. “నా కోసం కాదు, మీ పిల్లల భవిష్యత్తు కోసం వస్తున్నా” అన్న ఆయన పిలుపునకు రాష్ట్రం యావత్తూ కదిలింది. తనను అవమానించిన చోటే ప్రజలిచ్చిన అఖండ తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రిగా సగర్వంగా అడుగుపెట్టారు. ఈ పోరాటం, ఈ గెలుపు కేవలం చంద్రబాబుది కాదు... ధర్మానికి దక్కిన విజయం, ఒక యోధుడికి చరిత్ర ఇచ్చిన సలాం! దార్శనికుడైన నాయకుడు రేపటి గురించి ఆలోచిస్తే ‘చంద్రబాబునాయుడు’ పాతికేళ్ల తర్వాతి భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు. అందుకే ఆయన విజనరీ లీడర్. 90వ దశకంలో ‘నాలెడ్జ్ ఎకానమీ’ అంటే దేశంలో ఎవరికీ తెలియని రోజుల్లోనే.. హైదరాబాద్‌లో ఐటీ రంగానికి పునాదులు వేశారు. కేవలం ఐదేళ్ల వ్యవధిలో మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలను రప్పించి లక్షలాది మంది తెలుగు యువతకు గ్లోబల్ అవకాశాలు సృష్టించారు. ఈనాడు ప్రపంచపటంపై తెలుగువాడు గర్వంగా నిలబడ్డాడంటే దానికి మూలం ఆయన ముందుచూపే!

## అమరావతికి జీవం పోసిన దార్శనికుడు

అదే దార్శనికతతో నవ్యాంధ్రకు ‘అమరావతి’ అనే గ్లోబల్ సిటీని కలలు కన్నారు. కేవలం రాళ్లు, మట్టి అంటూ కొందరు హేళన చేసినా అమరావతిని రాష్ట్రానికి ఒక ‘బ్రాండ్’గా మలచాలన్న ఆయన సంకల్పం గొప్పది. గత ఐదేళ్లలో ఆ మహా సంకల్పాన్ని నాశనం చేసే కుట్రలు జరిగినా... అమరావతిని కాపాడుకునేందుకు ఆయన చేసిన పోరాటం అద్వితీయం. నేడు మళ్లీ ఆ కలల రాజధానికి జీవం పోస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్న ‘నవ్యాంధ్ర నిర్మాత’ ఆయన. సంపద సృష్టించడం, ఆ సంపదను పారదర్శకంగా పేదలకు పంచడం ఆయనకు తెలిసినంతగా మరే నాయకుడికీ తెలియదంటే అది అతిశయోక్తి కాదు. సాధారణంగా ఏడు పదుల వయసు వస్తే ఎవరైనా విశ్రాంతి కోరుకుంటారు. కానీ వయసు అనేది కేవలం క్యాలెండర్‌పై ఉండే ఒక అంకె మాత్రమేనని తన ఆచరణతో నిరూపించారు. ఉరకలెత్తే పాతికేళ్ల కుర్రాడు సైతం ఆశ్చర్యపోయేలా... ఈ వయసులో కూడా రాష్ట్రం కోసం రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నారు. ఆయనలోని ఈ అంతులేని శక్తికి (Energy) మూలం... ప్రజల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమే! పదవిని ఒక బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న ఈ కఠోర శ్రమ నేటి యువతరానికి ఒక అతిపెద్ద జీవన పాఠం, గొప్ప మోటివేషన్.

## రేపటి తరం భవిష్యత్ కోసమే తపన

నాయకుడంటే తదుపరి ఎన్నికల గురించి ఆలోచించేవాడు కాదు, తదుపరి తరాల (Next Generations) గురించి ఆలోచించేవాడు. ఈ వయసులో ఆయన తపిస్తున్నది కేవలం నేటి పాలన కోసం కాదు, “స్వర్ణాంధ్రప్రదేశ్-2047” అనే మహా సంకల్పం కోసం. భారతదేశం స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు జరుపుకునే నాటికి (2047), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా, ప్రపంచ పటంలో ఒక మణిమకుటంగా నిలబెట్టాలనేది ఆయన ఆశయం. ఆ బృహత్తర లక్ష్య సాధనలో భాగంగానే... “పేదరికం లేని సమాజం” కోసం అడుగులు వేస్తున్నారు. సంపద సృష్టిస్తూ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, యువతను గ్లోబల్ లీడర్లుగా మార్చేందుకు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న అలుపెరగని ప్రజా సేవకుడు, అజాతశత్రువు మన చంద్రబాబునాయుడు.

సమయం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కానీ కష్టకాలంలో నిలబడే నాయకుడే చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాడు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో.. కూలిపోయిన వ్యవస్థలను బాగు చేయాలన్నా, ఆగిపోయిన అభివృద్ధి చక్రాలను తిరిగి పరుగులెత్తించాలన్నా అది కేవలం చంద్రబాబునాయుడు  సుదీర్ఘ అనుభవానికే సాధ్యం. ఈ రాష్ట్రానికి ఇప్పుడు ఆయన ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదు... ఒక భరోసా, ఒక నమ్మకం, ఐదు కోట్ల మంది ఆశల సారథి. ఆయన చేస్తున్న నిస్వార్థ పోరాటం అమోఘం. ఒక నాయకుడి జన్మదినం అనేది కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకూడదు. ఆయన లక్ష్యాన్ని సాధించడంలో మన వంతు భాగస్వామ్యం కూడా ఉండాలి.

నవ్యాంధ్ర నిర్మాత, నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!



**ఎస్పీ సాహెబ్**
**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి**

# మా తరం భవిష్యత్ ప్రదాత సీబీఎన్

నవ్యాంధ్ర ప్రదేశ్ రూపశిల్పి నారా చంద్రబాబునాయుడు ఈ రోజు 76వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయన జీవితంలో దాదాపు అర్ధ శతాబ్దం పాటు ప్రజా నాయకుడిగా ప్రజల మధ్య ఉన్నారు. ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా నా 25ఏళ్లలో ఆయన గురించి తెలుసుకున్నవి, ఆయన మాతరం కోసం, మా తలరాతలు మార్చడం కోసం చేసిన కృషి, త్యాగాలను మీ ముందు ఉంచుతాను. మా కోసం ఆయన మోసిన నిందలను, ఆయన కుటుంబానికి కన్నా ఎక్కువగా మా కోసం మా కుటుంబాల కోసం, ఈ సమాజం కోసం ఆయన ఆలోచించిన విధానాలు ఈ తరానికి తెలియాలి. ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే గ్రామంలో తన తోటి వయసు వాళ్లతో కలిసి గ్రామంలో రోడ్లు బాగు చేయడం లాంటి పనులను చేస్తూ సమాజానికి ఏదో చేయాలని తపనతో మొదలైంది ఆయన జీవితం. కాలేజీ రోజుల్లో యూనివర్సిటీ నాయకుడిగా తోటి వ్యక్తులకు అండగా నిలబడుతూ అందరివాడుగా ఉంటూ రాజకీయాల్లోకి వచ్చి అతి చిన్న వయసులోని స్నేహితులు, ప్రజల మధ్యలో శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత నియోజకవర్గంలో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేసి ప్రజల మనసులు గెలిచి జిల్లా అంతా తనకంటూ ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. ఇలా అందరి ఆశీస్సులతో అతి చిన్న వయసులోనే రాష్ట్ర మంత్రిగా ఎన్నికయ్యారు. మంత్రిగా ఉన్న సందర్భంలో అనేక శాఖలు నిర్వహించి ఎన్నో మార్పులు తీసుకొచ్చి ఆ శాఖలకు వన్నె తెచ్చారు చంద్రబాబునాయుడు.

## చిన్న వయసులోనే ముఖ్యమంత్రిగా...

అలాగే అతి చిన్న వయసులోనే 1995 సెప్టెంబరు 1వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తి చంద్రబాబు. ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే రోజుకి రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఆ సమస్యలు అన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ అంతకు ముందు దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా వినూత్నమైన ఆలోచనలు చేస్తూ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలను పరిచయం చేస్తూ పదేళ్లపాటు ప్రజారంజక పాలన చేశారు. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు "ప్రజల వద్దకు పాలన" అని మొదలుపెట్టినప్పుడు దేశం అంతా ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌వైపు చూసింది. అంతకు ముందు ప్రజలు అధికారులు చుట్టూ తిరిగేవాళ్లు. కానీ చంద్రబాబు నాయకత్వంలో మాత్రం ప్రజల దగ్గరకు అధికారులు వెళ్లి వాళ్ళ సమస్యలకు పరిష్కారం చూపించే వాళ్ళు. నాయకుడంటే ప్రజల దగ్గరికి వెళ్లి సేవ చేయడం అనే పదానికి నిజమైన నిర్వచనం ఇచ్చిన వ్యక్తి చంద్రబాబునాయుడు.

## విప్లవాత్మక సంస్కరణలకు నాంది

"జన్మభూమి" కార్యక్రమం పెట్టి మనకు జన్మనిచ్చిన ఊరికి రుణం తీర్చుకుందాం అని ఆయన ఇచ్చిన పిలుపు ఈ తెలుగు నాట ఒక విప్లవం సృష్టించింది. ఎన్నో వేల గ్రామాల తలరాతలు మారాయి. ప్రతి ఒకరిలో ఆ కార్యక్రమం ద్వారా సామాజిక చైతన్యం వచ్చింది. "శ్రమదానం" అని అయన పిలుపునిస్తే సమాజంలో అందరూ రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు భాగస్వామ్యమై రోడ్ల మరమ్మతులు, పంట కాలువలు, చెరువులు పూడికతీత, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేశారు. స్వచ్ఛందంగా వచ్చి బాధ్యతతో అలా ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని గుర్తు చేశారు సీబీఎన్. చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో వేల ఫైళ్లు పెండింగ్లో ఉండేవి. వాటి పరిష్కారానికి సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించి రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఎన్నో ఫైళ్లను క్లియర్ చేసి పరిష్కార వారోత్సవాలు నిర్వహించారు. దీంతో ఎన్నో సమస్యలకు, ఎన్నో ఏళ్ల పెండింగ్ పనులకు చెక్ పడింది.

## ప్రజా పాలనలో కొత్త అధ్యాయం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో మరే ముఖ్యమంత్రి మొదలుపెట్టని కార్యక్రమం మొదలుపెట్టారు అదే "డయల్ యువర్ సీఎం". ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో మాట్లాడేవారు. ప్రజలు కూడా వాళ్ళ సమస్యలను డైరెక్ట్‌గా ముఖ్యమంత్రికి చెప్పేవాళ్లు ఆ సమస్యలకు పరిష్కారం కూడా అప్పుడే అక్కడే చెప్పేవాళ్ళు. ఇలా నిరంతరం ప్రజల కోసం ఆలోచించి వాళ్లకు ఉపయోగపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆనాటి నుంచి అదే సంకల్పంతో పని చేస్తున్నారు. పేద ప్రజల కోసం నాడు ప్రజల వద్దకు పాలన నుంచి నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్న పేదల సేవలో అంటూ ప్రతినెల నెలలో ఒకరోజు పేద ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ వాళ్ళ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తూ ఉన్నారు చంద్రబాబు. ఆయన ఎక్కడ ఉన్నా ప్రజల కోసమే నా జీవితం వాళ్ళ జీవితాలు మార్చడమే నా ధ్యేయం అంటారు. అలానే వయసు పెరుగుతున్నా నిత్య యువకుడిలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు చంద్రబాబు. అలాగే సమాజంలో అన్ని బాగుండాలంటే ప్రకృతిని మనం కాపాడాలంటూ వాననీటి సంరక్షణ, పచ్చదనం-పరిశుభ్రత, స్వర్ణాంధ్ర అంటూ ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రజలను అధికారులను భాగస్వామ్యం చేశారు.

## విజనరీ లీడర్ చంద్రబాబు

ఇవన్నీ ఒక ఎత్తు అయితే "విజన్" గురించి ఈ దేశంలో మాట్లాడిన తొలి ముఖ్యమంత్రి కూడా చంద్రబాబే. "విజన్ 2020" అంటూ మన రాష్ట్రం ఎలా ఉండాలో, మన ప్రజలు జీవనగతులు ఎలా మార్చాలో చెప్పి... చేసి చూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఆయన విజన్ 2020 గురించి మాట్లాడే సమయం లో ఎంతోమంది ఆయనను ఎగతాళి చేశారు. అసలా విజన్ అంటే ఏంటి దానివల్ల ఎవరికి లాభం, నువ్వు 420వి అంటూ తక్కువ చేసి మాట్లాడారు. అప్పుడు చాలా మందికి ఈ విజన్ 2020 అంటే ఏంటో కూడా అర్థం కాలేదు. కానీ ఆ తర్వాత దాని ఫలాలు ఆరోజు ఆయన విమర్శించిన వాళ్ళు కూడా పొందారు. అదే చంద్రబాబునాయుడు గొప్పతనం. అలాగే హైటెక్ సిటీ కట్టేటప్పుడు, ఐటీ కంపెనీలను తీసుకొచ్చేటప్పుడు కావచ్చు ఆయన పైన వ్యక్తిగతంగా ఎన్నో నిందలు వేశారు కానీ ఆ రోజు ఆయన నిటారుగా నిలబడ్డారు. మన భవిష్యత్ తరాల కోసం, ఆయన పని ఆయన చేసుకుపోయారు. హైటెక్ సిటీ నిర్మాణం పూర్తి చేశాడు, మైక్రోసాఫ్ట్ తెచ్చాడు, ISB తెచ్చాడు, IIIT తెచ్చాడు. ఇలా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఎన్నో తీసుకువచ్చి ఎంతోమంది భవిష్యత్తుకు భరోసా ఇచ్చాడు చంద్రబాబునాయుడు. ఈ రోజు 2026వ సంవత్సరం... ఆరోజు ఏదైతే ఆయన చెప్పాడో విజన్ 2020 అది మన కళ్ళ ముందు కనబడుతోంది. ఆనాడు మాట్లాడిన వాళ్ల నోళ్లు మూగబోయాయి. అదీ చంద్రబాబు గొప్పతనం. విజన్ 2020 అన్నప్పుడు నేను పుట్టలేదు కానీ ఈ రోజు విజన్ 2020 ఫలాలు నేను, మాతరంలో ఎంతో మంది అనుభవిస్తున్నాము. ఒకప్పుడు ఆయన్ని కంప్యూటర్లు కూడు పెడతాయా అని ఎగతాళి చేశారు. నేడు అదే కంప్యూటర్ ఉద్యోగాలు మన కుటుంబాల తలరాతను మార్చాయి. అదంతా చంద్రబాబు గొప్పతనమే.



## సంస్కరణల సారథి...

అలానే తెలుగునాట అనేక రంగాల్లో సంస్కరణలు తీసుకు వచ్చిన వ్యక్తి కూడా చంద్రబాబే. ఒకప్పుడు కరెంటు అంటే రోజులో 3 నుంచి 6 గంటలు మాత్రమే ఉంటుంది అని పాత రోజుల్లో విన్నాం. అలాంటి సమయంలో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి 24 గంటలు విద్యుత్ ఇచ్చింది కూడా చంద్రబాబు నాయుడే. అలాగే విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చి అనేక పాలసీల ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి ఆడబిడ్డలను, బడుగు, బలహీనవర్గాల వారిని చదువుకు దగ్గర చేశారు. వాళ్ళ ఉన్నత చదువులు చదవడానికి చేయూతనిచ్చారు. మన సమాజంలో కుల వివక్ష ఉంటే దాన్ని రూపుమాపడానికి కంకణం కట్టుకుని రూపుమాపిన వ్యక్తి చంద్రబాబు. అన్ని వర్గాల వారికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి తానే స్వయంగా వాళ్లతో కలిసి భోజనం చేసి ఈ సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టారు.

## పేదింటి బిడ్డల కలల సాకారం

ఇలా తన ప్రజా జీవితంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన చంద్రబాబునాయుడు ఏనాడూ కుటుంబం గురించి ఆలోచించలేదు. ప్రజలే తన కుటుంబం అనుకున్నారు. ధనవంతులు బిడ్డలు మాత్రమే కాదు ప్రతి పేదింటి బిడ్డ విదేశాలకు వెళ్లి చదవాలని విదేశీ విద్య పథకం తీసుకొచ్చారు. వ్యాపారం అనేది కొంతమందికి మాత్రమే అనే రోజుల్లో పేదవారు కూడా వ్యాపారం చేయవచ్చు అని డ్వాక్రా ద్వారా ప్రతి ఒక్క ఆడబిడ్డ వ్యాపారవేత్తలు చేయాలని తలచిన వ్యక్తి చంద్రబాబు. ఇలా సమాజమే తన కుటుంబం అని భావిస్తూ నేడు కూడా నిరంతర శ్రామికుడిలా పనిచేస్తూనే ఉన్నారు.

## రేపటి తరం భవిత కోసం...

డేటా సెంటర్ హబ్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం వ్యాలీ, ఆర్గానిక్ ఫార్మింగ్ అంటూ రేపటి తరం తలెత్తుకొని నిలబడాలని రేయింబవళ్లూ పనిచేస్తున్నారు. నేను పుట్టని రోజుల్లో మా భవిష్యత్తు కోసం ఆలోచించాడు... ఈరోజు రేపు మా భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తున్నాడు. ఈ తెలుగు నాట ఎన్నో మార్పులు తీసుకువచ్చిన నాయకుడు ఆయన. భారతదేశ దశ, దిశ మార్చిన టెలికాం రెవల్యూషన్ అయినా, యూపీఐ సిస్టం అయినా, నేషనల్ హైవే పాలసీ అయినా బాబు సూచనలతో చేసినవే. ఇలా నిరంతరం ఈ దేశం కోసం, రాష్ట్రం కోసం ఆలోచించే వ్యక్తి ఈ రాష్ట్రంలో పుట్టడం తెలుగు ప్రజల అదృష్టం. ఆయనకు కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు ఈ తెలుగు జాతికి, భారతదేశానికి ముద్దుబిడ్డ చంద్రబాబు. తెలుగు ప్రజలను ఉన్నత స్థానంలో నిలపాలనే తపనే ఆయనను నడిపిస్తుంది. మా కోసం, మా భవిష్యత్ తరాల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న మీవెంట మా తరం వెన్నంటి నిలుస్తుంది. మీరు ఇలానే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటూ మీకు జన్మదిన శుభాకాంక్షలు సార్!

దుత్తలూరి శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



# గొడ్డలి పార్టీ శాశ్వత సమాధి ప్రజల లక్ష్యం

## రప్పారప్పా నరుకుతారని భయపడుతున్నారు - జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



నర్సాపురం(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీ న్‌లలో చంద్రబాబు రోజుకు 5లక్షల మందికి ఐదు రూపాయలకే పేదల కడుపు నింపుతున్నారు..అటువంటి అన్న క్యాంటీన్లను రద్దు చేసిన జగన్‌కు పార్టీని నడిపే హక్కు లేదని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల ప్రజాప్రతి నిధులతో మంత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అన్న క్యాంటీన్లను జగన్ నిలిపివేస్తే దాతలు ముందు కొచ్చి అన్నం పెడితే కేసులు పెట్టి అరెస్టులు చేశారు. ఐదేళ్ల అన్నం పెట్టకపోగా అన్నదానం చేసిన వాళ్లపై కేసులు పెట్టి వేధించారు. పేదవాడు కడుపునింపని, మానవత్వం లేని జగన్ మనకు అవసరం లేదు. జగన్ అరాచకత్వం, విధ్వంస రాజకీయా లే ఎజెండాగా మార్చుకున్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగు తున్న అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రజలను రెచ్చగొట్టడం,అపోహలు సృష్టించడం జగన్ రాజకీయ విధానంగా మారిపోయింది. జగన్ తప్పు దారిలో అధికారంలోకి వస్తే తమ కుటుంబాలను కోల్పోయే పరిస్థితి వస్తుందని ప్రజలు భయపడుతున్నారు. జగన్ అధికారంలోకి రాకుండా గొడ్డలి పార్టీని శాశ్వతంగా సమాధి చేయాలనే ఆలోచనతో ప్రజలు ఉన్నారు. కూటమి ప్రభుత్వం మానవత్వంతో పనిచేస్తుంటే, జగన్ గొడ్డలి పార్టీ రాక్షసత్వంగా హింసా వాదాన్ని పెంచుతోందని మండిపడ్డారు. వైకాపా పేరును ప్రజలు మర్చిపోయి గొడ్డలి పార్టీగా పిలుచుకుంటు న్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు.

**మహిళా ద్రోహిగా కాంగ్రెస్, విపక్షాలు**

దేశంలో కాంగ్రెస్ కూటమి, విపక్షాలు మహిళా ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాయి మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయేటట్లు చేయటం విపక్షాల వినాశనానికి నాంది. దేశ జనాభాలో సగ భాగం ఉన్న ఆడపడుచులను చట్టసభలకు తీసుకువచ్చే మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడమంటే కాంగ్రెస్ కూట మికి మహిళలపై వివక్షతకు చిన్న చూపుకు ప్రత్యక్ష నిదర్శనం.

సమాజంలో జనాభాలో సగమైన మహిళలకు న్యాయం జరిగేలా మహిళా రిజర్వేషన్ బిల్లుకు చంద్రబాబు మద్దతు పలికారు. దేశస్థాయిలోనే మహిళల మనోభావాలకు ఒక ఉద్యమ రూపం కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మహిళా బిల్లు విష యంలో విపక్షాల వైఖరిని ఎండగడుతూ నిడదవోలులో చంద్రబాబు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కుతో పాటు రాజకీయ రిజర్వేషన్ కల్పించింది ఎన్టీ ఆర్. ప్రపంచంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక సాధికారతను చంద్రబాబు తీసుకువచ్చారని వివరించారు.

# ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్

- కోటి గృహాలకు ఉచిత విద్యుత్ లక్ష్యం
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- పంచమపేటలో సూర్యఘర్ ఉత్సవ్ ప్రారంభం



నంద్యాల(చైతన్యరథం): ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసు కురాగలిగే పీఎం సూర్యఘర్ పథకం ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కోటి గృహాలకు ఉచిత విద్యుత్ అందించాలనే మహత్తర లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వంద శాతం సబ్సిడీతో ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఆదివారం బనగానపల్లె పంచమపేటలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అందిస్తున్నామని చెప్పు కొచ్చారు. ఇతర వర్గాలకు 40 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని పేర్కొన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో 4606 మంది, బనగానపల్లె మండలంలో 2910 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. పంచమపేటలో 331 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రభుత్వానికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు. ఈ పథకం కేవలం ఉచితంగా విద్యుత్‌ను అందించ డం మాత్రమే కాదని... దేశాన్ని పునరుత్పాదక శక్తి వైపు తీసు కెళ్లే గొప్ప అడుగని పేర్కొన్నారు.

## ఆత్మకూరులో ‘ఆయుర్ దేవతా హోమం’



- మంత్రి ఆనం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- చంద్రబాబు జన్మదినం సందర్భంగా కార్యక్రమం

ఆత్మకూరు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడు తోంది. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా‘ఆయుర్ దేవతా హోమం’ ను ఘనంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి స్తూ ఈ మహా క్రతువు నిర్వహించను న్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఆయుర్ దేవతా హోమం, విశిష్ట యాగాలు, హోమాలు శాస్త్రోక్తంగా జరుగనున్నా యి. ఆత్మకూరు నియోజకవర్గంలో హోమాలు, యజ్ఞాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టనున్నారు. ఆత్మకూరు ఏఎంసీ ఎదురుగా ఉన్న ప్రాంగణంలోని రాజగోపురం వేదిక వద్ద ఈ మహా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే దాదా పు పూర్తయ్యాయి. వచ్చే నాయకులు, కార్యకర్తలకు అన్ని ఏర్పాట్లు, సదుపాయాలు కల్పించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగ స్వాములు కావాలని ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు, నియోజకవర్గం ప్రజలకు మంత్రి ఆనం పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఇది ఒక కృతజ్ఞతార్పణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సింహాద్రి అప్పన్న చందనోత్సవానికి సిద్ధం

- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత
- భక్తులకు లోటుపాట్లు ఉండరాదని ఆదేశం

విశాఖపట్నం(చైతన్యరథం): సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామిని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం దర్శించుకు న్నారు. ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. సోమవా రం సింహాచలం అప్పన్న స్వామివారి చందనోత్సవం నేపథ్యంలో సింహగిరిపై ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు మౌలికవసతులు, పార్కింగ్‌పై అధి కారులతో చర్చించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. సీసీ టీవీ కెమె రాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మాని టరింగ్ చేస్తున్నామని, ఏఐ టెక్నాలజీని ఉపయోగి స్తున్నామని తెలిపారు. సామాన్య భక్తుల దర్శనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. గత సంవత్సరం స్వామివారి చందనోత్సవానికి 1.20 లక్షల మంది భక్తులు వచ్చారు. ఈసంవత్సరం రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. తెల్లవారు జామున మూడు గంటలనుంచి స్వామివారి దర్శనాలు ప్రారంభ మవుతాయని తెలిపారు. భక్తులకు మెడికల్ క్యాంపులు,వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎన్‌డీఆర్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఆలయం వద్ద పర్యవేక్షించాలని సూచిం చారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఎండోమెంట్ కమిషనర్ రామచంద్ర మోహన్, సింహాచలం ఆలయం ఈవో వెంకటరావు, డీసీపీ 2 మేరీ ప్రశాంతి, ఇతర అధికారులు ఉన్నారు.



# రెండో విడత హజ్‌యాత్ర

**జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఫరూక్**

**177 మంది యాత్రికుల పయనం**



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికు ల రెండో విడత ప్రయాణాన్ని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఆది వారం గన్నవరంలో జెండా ఊపి ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభా కాంక్షలు తెలిపారు. గన్నవరం ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో హజ్ యాత్రికులు మక్కా, మదీనా ప్రయాణ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఫరూక్ హాజరయ్యారు. ఎంబార్కేషన్ పాయింట్ వద్ద హజ్ యాత్రికుల చివరి విడత ప్రయాణాన్ని ప్రారంభించారు. ముఖ్య మంత్రి ఆశయాల మేరకు హజ్ యాత్రికులకు ఘనమైన ఏర్పాట్లు పూర్తి చేసి మక్కాకు పంపించటం జరిగింద న్నారు. ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, వారి పవిత్ర యాత్రలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుం దన్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బ్రహ్మాండమైన వసతి, రుచికరమైన ఆహార సదు పాయాలు కల్పించాం. గన్ ప్రొటెక్షన్, పోలీసు శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్య వసర వైద్యసాయం కోసం హజ్ కమి టీ సభ్యులు నిరంతరం అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. యాత్రికు లకు కీలక సూచనలు చేశారు. సౌదీ అరేబియాలో ఎండలు తీవ్రంగా ఉన్నందున యాత్రికులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేడు చివరి విడతగా 177 మంది యాత్రికులు పవిత్ర యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో హజ్ కమిటీ చైర్మన్ హసన్‌పాషా, మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ షరీఫ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ షబ్లీ, హజ్ కమిటీ హసన్ భాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, విజయ వాడ లా అండ్ ఆర్డర్ డీసీపీ ఎస్బీఎమ్ మురళీకృష్ణ, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ బాషా,మైనారిటీ సంక్షే మశాఖ అధికారులు,యాత్రికులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# బాపట్లను నెంబర్‌వన్ జిల్లాగా తీర్చిదిద్దుతాం



**సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**రేపల్లె మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

రేపల్లె(చైతన్యరథం): బాపట్ల జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలో నెంబర్ వన్ జిల్లా చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొ న్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌తో కలిసి అదివారం రేపల్లె మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఆరవపల్లె గ్రామంలో బాల కోటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆరవపల్లి గ్రామంలో సీఆర్ఐఎఫ్ నిధులు రూ. 49 కోట్లతో రేపల్లె నుంచి తుమ్మల - గంగడిపాలెం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. రేపల్లె మున్సిపాలిటీ లిమిట్స్ వద్ద గల రూ.1.05 కోట్లతో డీఎంఎఫ్‌టీ నిధులతో ఆర్‌కే రోడ్డును ప్రారంభించారు. రేపల్లె మండల కేంద్రంలో 33/11 కేవీ సెమి ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాపట్ల జిల్లా లోని బీచ్‌లను గోవాలోని బీచ్‌ల తరహాలో అభివృద్ధి చేసి పర్యాట కులు అధిక సంఖ్యలో వచ్చేలా పర్యాటక రంగ అభివృద్ధి చేయాల న్నదే ముఖ్యమంత్రి ఉద్దేశని తెలిపారు. అనగాని సత్యప్రసాద్ నియోజ కవర్గంలో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.49 కోట్లు మంజూరు చేయించడం గొప్ప విషయమని తెలిపారు. ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో పరిశ్రమల అభివృద్ధికి, రైతుల బోర్లకు లో వోల్టేజ్ సమస్య కూడా ఉండదన్నారు. ఈ కార్యక్ర మంలో రేపల్లె రెవెన్యూ అధికారిణి బి.శ్రీదేవి, ఆర్‌అండ్‌బీ డి.నళిని పాల్గొన్నారు.

# మాటిచ్చా నిలబెట్టుకుంటున్నా

- దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి సవిత
- కొండాపురంలో రూ.కోటితో రోడ్డు నిర్మాణం
- అధికారులతో కలిసి అట్టహాసంగా ప్రారంభం



గోరంట్ల(చైతన్యరథం): దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామీ ణ రహదారుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తు న్నామని మంత్రి సవిత తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గం గోరంట్ల మండలం కొండాపురం గ్రామంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఆమె ప్రారంభించారు. సుమా రు 70 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పూర్తవడంతో గ్రామస్తులు మంత్రి సవితకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామ స్తులకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశామని తెలిపారు. గోరంట్ల మండలంలో రహదారులు లేని గ్రామాలకు కూడా రోడ్డు సౌకర్యం కల్పిస్తు న్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎర్రయ్యగారి పల్లి నుంచి మేరెడ్డిపల్లి వరకు రూ.1.14 కోట్లు, జీవనవాండ్లపల్లి నుంచి కొత్తబోయినపల్లి వరకు రూ.60 లక్షలు, కదిరి రోడ్డు నుంచి కొండాపురం వరకు రూ.కోటి, కొత్తపల్లి తండా నుంచి బూచేపల్లి తండా వరకు రూ.2.40 కోట్లు, జాతీయ రహదారి నుంచి గొల్లపల్లి వరకు రూ.కోటి, కరావులపల్లి నుంచి కరావుల పల్లి తండా వరకు రూ.60 లక్షలతో రహదారులు నిర్మించినట్లు వివరించారు. అదేవిధంగా రూ.8 కోట్లతో బూదిలి వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 79 పనులను దాదాపు రూ.5.30 కోట్లతో పూర్తి చేసినట్లు చెప్పారు. 41 గోకుల్ షెడ్లు నిర్మించగా అంగన్‌వాడీ మరుగు దొడ్లకు రూ.12 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ఆరోగ్య సేవల భాగంగా దాదాపు రూ.2 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇంకా సాస్కీ నిధులతో రూ.12 కోట్ల వ్యయంతో మరిన్ని బీటీ రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. మల్లాపల్లి-కొత్తపల్లి (రూ.2.58 కోట్లు), మల్లాపల్లి-కలిగేరి (రూ.1.40 కోట్లు), మల్లాపల్లి-నార్సింపల్లి (?1 కోటి), గోరంట్ల రోడ్ నుంచి కొలిం పల్లి--పెట్లకుంటపల్లి వరకు (రూ.4.47 కోట్లు), పెరుమాలపల్లి (రూ.1.25 కోట్లు), భగవంతపల్లి-చెట్లమొరంపల్లి (రూ.2.30 కోట్లు) మార్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు.

# కాంగ్రెస్, మిత్రపక్షాలను మహిళలు క్షమించరు

**రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని అన్యాయం చేశారు**

**కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**



అమరావతి(చైతన్యరథ:): మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపక్షాలను మహిళలు క్షమించరని అన్నారు. 2023లో నారీశక్తి వందన్ అధినియమ్ చట్టాన్ని తెచ్చినప్పుడు అందరూ మద్దతు ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. తాజాగా మహిళా బిల్లుకు సాంకేతికంగా కొన్ని సవరణలు తీసుకొచ్చామని అన్నారు. విపక్ష నేతలకు మహిళలంటే ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైందని అన్నారు. మహిళా బిల్లు వీగిపోయే లా రాజకీయ కుట్రలు చేశారని మండిపడ్డారు. డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకున్నారో విపక్షాలు చెప్పాలని మంత్రి రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు. గతంలో నాలుగుసార్లు డీలిమిటేషన్ చేశారని, ఈసారి కొత్తగా చేస్తున్నదేమీ కాదని అన్నారు. గతంలో ప్రతిపక్షాలు చెప్పిన ప్రకారమే డీలిమిటేషన్ చేశామని, తామేమీ మార్చలేదని అన్నారు. డీలిమిటేషన్‌పై ఎందుకు భయపడుతు న్నారని ప్రతిపక్షాలను మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికీ, ఏ పార్టీకీ, ప్రాంతానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ గతంలో ఏ విధంగా జరిగిందో ఇప్పుడూ అదేవిధంగా చేశామని అన్నారు. మరి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు డీలిమిటేషన్ బిల్లును ఎందుకు వ్యతిరేకించాయని ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వకుం డా కాంగ్రెస్ చూసిందని ఆరోపించారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత భవ్య మందిరం రామ మందిరం నిర్మాణం జరిగిందని అన్నారు. సున్నితమైన రామ మందిరం అంశం, ఆర్టికల్ 370 వంటి అంశాలను ప్రధాని పరిష్కరించారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తరువాత కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ వేడుకలు చేసుకోవడం బాధాకరమైన అంశమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దిద్దుకోలేని తప్పు చేసిందని అన్నారు. మహిళలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం
- బనగానపల్లిలో ఉన్నతస్థాయి సమీక్ష

బనగానపల్లె(చైతన్యరథం): మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధ్యక్ష తన బనగానపల్లె నియోజకవర్గ తాగునీటి సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. బనగానపల్లె మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శిలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఎస్ఈలు, డీఈవోలు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి సమస్యకుతావు లేకుండా ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఒక్కసారిగా భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లకు మరమ్మత్తులు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పాడైపోయిన బోర్లకు తక్షణమే మరమ్మతు పనులు చేపట్టి పునరుద్ధరించాలని తెలిపారు.



# చీరాలలో టూరిజం అభివృద్ధికి శ్రీకారం

- జెట్ స్కీ విహంగ్ అడ్వెంచర్స్ ప్రారంభం
- పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి



చీరాల(చైతన్యరథం): అక్కాయిపాలెం గ్రామ పంచాయతీ రామాపురం పాండురంగా బీచ్‌లో జిల్లా కలెక్టర్, చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉమామహేశ్వ రరావు, బాపట్ల పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ సలగల రాజశేఖర్‌తో కలిసి మంత్రి కొలుసు పార్థసారథి డ్రైవ్ చీరాల భాగంగా ఏర్పాటు చేసిన జెట్ స్కీ రైడర్స్, విహంగ్ అడ్వెంచర్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్షణ విషయంలో టూరిస్టులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టూరిస్టులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలని తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఈ రోజును ఒక ఇతిహాసక దినోత్స వంగా అభివర్ణించారు. సముద్ర తీర ప్రాంతంలో 800 కిలోమీటర్ల వరకు అన్ని అడ్వెంచర్స్‌కు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాస్థాయిలో అడ్వెంచర్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా కింది స్థాయిలో ఎటువంటి దుర్ఘటన జరగ కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాపట్ల సూర్యలంక బీచ్ మొదలుకుని అన్ని బీచ్లను సర్వాంగ సుందరంగా గోవా రూపంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జెట్ స్కైకి అధినేత రాజ్‌కుమార్, విహంగ అడ్వెంచర్స్ అధినేత సూర్యలకు ఎంవోయూ పత్రాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.మాలకొండయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మే 17న వైటథాన్ ర్యాలీ

- చిన్నారుల్లో కంటి క్యాన్సర్‌పై అవగాహన
- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారాయణ

విజయవాడ(చైతన్యరథం): ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్న మారథాన్ పోస్టర్‌ను మంత్రి పొంగూరు నారాయణ విడుదల చేశారు. చిన్నారుల్లో వచ్చే కంటి క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు వచ్చే నెల 17న వైటథాన్ నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో కంటి క్యాన్సర్‌ను ముందే గుర్తించకపోవడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడు తుందని తెలిపారు. మూడేళ్ల లోపు ఈ వ్యాధిని గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ వ్యాధిని గుర్తించడంలో ఆలస్యం వల్ల 50 శాతం మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. కంటి క్యాన్స ర్‌పై అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా మారథాన్ జరుగుతుంది. తాడిగడపలో అనుమోలు గార్డెన్ నుంచి నిర్వ హించే వైటథాన్‌లో పాల్గొని అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు.

# యువతకు స్ఫూర్తిప్రదాత హనుమంతరాయచౌదరి



**సంస్మరణ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్న పరిటాల సునీత, బండారు శ్రావణిశ్రీ**

అనంతపురం(చైతన్యరథం): కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వర్గీయ ఉన్నం హనుమంతరాయ చౌదరి సంస్మరణ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా, ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలం గరుడాపురం పంచాయతీ వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కళ్యాణదుర్గం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మె ల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి గారు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్, అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ**



అమరావతి(చైతన్యరథం): అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఒక ప్రకటనలో జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. దూరదృష్టి గల నాయకత్వం, దృఢ సంకల్పం, అలుపెరుగని సేవలతో తెలుగు రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారు. ముందుచూపుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ ముందుకు సాగుతు న్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తెలుగు ప్రజల ఆశీస్సులతో ఆయురోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు

**- మంత్రి కొల్లు రవీంద్ర**



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో అపార అనుభవం, పరిపాలనలో స్పష్టమైన విజన్, అభివృద్ధిపై అచంచల నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబు. నేటి అవసరాలను తీర్చడమే కాకుండా రేపటి తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకునే అరుదైన నాయకత్వం ఆయనది. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీలో మేటిగా తీర్చిదిద్దిన దార్శనిక నాయకుడు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తు సాంకేతిక కేంద్రంగా మలిచేందుకు క్వాంటమ్ వ్యాలీ, గూగుల్ వంటి ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు వస్తూ యువతకు కొత్త అవకాశాల ద్వారాలు తెరిచారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ, పోర్టుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పరిశ్రమల స్థాపన, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి ప్రతి రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది. సంక్షోభాన్ని అవకా శంగా మలచగల సామర్థ్యం, ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధితో మేళవించే దూరదృష్టి, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలనే పట్టుదల చంద్రబాబుని విశిష్ట నాయకుడిగా నిలబెట్టాయి. ఆయు రారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# టీటీడీ అన్నప్రసాదానికి రూ.44 లక్షల విరాళం

*ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా భాష్యం అధినేత రామకృష్ణ అందజేత*

తిరుమల(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరుకు చెందిన భాష్యం ఎడ్యుకేష నల్ సొసైటీ చైర్మన్ బి.రామకృష్ణ తిరుమ లలో ఒక్కరోజు అన్నప్రసాద వితరణ కోసం రూ.44 లక్షలను విరాళంగా అంద జేశారు. ఆదివారం సాయంత్రం తిరుపతి లోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ అన్నప్రసాద విభాగం డిప్యూటీ ఈవో రాజేంద్రకు విరాళం డిడిని దాత అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు మాట్లా డుతూ తిరుమలలో నిత్యం వేలాది మంది భక్తులకు



అందిస్తున్న అన్నప్రసాద సేవకు దాతల సహకారం ఎంతో ప్రాధాన్యమైందని తెలిపారు. భక్తుల సేవలో భాగంగా ఇటువంటి దాతృత్వం మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

బెంగళూరు(చైతన్యరథం): నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మారతహళ్లిలోని శ్రీ కృష్ణ సమ్మిట్ కన్వెన్షన్ హాల్‌లో "జయహో నాయకా" అనే కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా బెంగళూరు టీడీపీ ఫోరం ఒక సరికొత్త ఆలోచనగా Knowledge Gain & Share కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా Vangu ards of Vision 2047 – స్వర్ణాంధ్ర సాధన శ్రామికులు" అనే పేరుతో సభ్యులు వివిధ టీమ్‌లుగా ఏర్పడి ప్రస్తుత, భవిష్యత్ అభివృద్ధి అంశాలపై తమ ప్రజంటేషన్లు అందించారు. ఎంచుకున్న అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని ఆ జ్ఞానాన్ని మరింత మందికి పంచడం, యువతలో చైతన్యం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కడా పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, అలాగే ప్రభుత్వ విప్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించిన బెంగళూరు టీడీపీ ఫోరంను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.



# చంద్రబాబు రాజనీతి కోవిదుడు!

రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచిస్తాడు. దూరదృష్టి, దృఢసంకల్పం, సమయోచిత నిర్ణయాలు, ప్రజల అవసరాలపట్ల అవగాహన ఈ లక్షణాలను సమగ్రంగా కలిగివున్న నాయకుడే నిజమైన రాజనీతి కోవిదుడు. అటువంటి విశిష్ట నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు. ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఆయన చూపించిన వ్యూహాత్మక దృష్టి, పరిపాలనా సామర్థ్యం, సాంకేతికతను ప్రజాపరిపాలనలో ప్రవేశపెట్టిన ముందడుగు ఇవన్నీ ఆయనను సాధారణ రాజకీయ నాయకుడిగా కాకుండా, రాజనీతి శాస్త్రంలో ప్రావీణ్యం కలిగిన కోవిదుడిగా నిలబెట్టాయి. పరిస్థితులను అంచనా వేసి, మార్పులను ముందుగానే గ్రహించి, వాటికి అనుగుణంగా విధానాలను రూపొందించడం ప్రతి రాజకీయ నాయకుడికి సాధ్యం కాదు. కానీ ఆ లక్షణాన్నిటీని కార్యరూపంలో చూపిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ముందుంటారు. అభివృద్ధి, పరిపాలన, సాంకేతిక విప్లవం ఈ మూడురంగాల్లో ఆయన చూపిన దిశానిర్దేశం, ఆయనను ఉత్తమ రాజకీయ వ్యూహకర్తగా నిలబెట్టింది. అభివృద్ధిలో భారతీయ రాజకీయ యవనికపై తనదైన ముద్ర వేసిన ధీశాలి, అపర చాణక్యుడిగా పేరుగాంచిన నాయకుడు చంద్రబాబు. కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, విజనరీగా, పరిపాలనా దక్షుడిగా ఆయన ప్రస్థానం అద్వితీయం. రాజనీతి కోవిదుడు అనే బిరుదు ఆయనకు ఊరికే రాలేదు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడంలో, భవిష్యత్ అవసరాలను దశాబ్దాల ముందే పసిగట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. రాజకీయాల్లో అలుపెరగని శ్రామికుడిగా, క్రమశిక్షణతో కూడిన నాయకత్వానికి ఆయన ఒక నిదర్శనం. రాజకీయం అంటే అధికారం మాత్రమే కాదు, అది రాబోయే తరాల భవిష్యత్తును నిర్మించే ఒక యజ్ఞమని నమ్మే చంద్రబాబు రాజనీతిని విశ్లేషించడం అంటే, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రను తిరగరాయడమే.

రాజకీయాల్లో చంద్రబాబు అపర చాణక్యుడు. ఆయన వ్యూహాలు కేవలం గెలుపు కోసమే కాకుండా, వ్యవస్థలను నిర్మించడం కోసం ఉపయోగపడతాయి. 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, రాష్ట్ర విభజన తర్వాత సున్నానుంచి నవ్యాంధ్రను నిర్మించడం వరకు ఆయన చూపిన ధైర్యం సామాన్యమైనది కాదు. నాయకుడి గొప్పతనం అతని దూరదృష్టిలో ఉంటుంది. భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనావేసి ప్రణాళికలు రూపొందించడం చంద్రబాబు నైజం. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన దూరదృష్టి, భారత ఐటీరంగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. టెక్నాలజీని సాధనంగా ఉపయోగించి అభివృద్ధిని వేగవంతం చేయడం ఆయన ప్రత్యేకత. ఐటీ అభివృద్ధి, పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగాల కల్పన ఒక రాజకీయ ఎజెండాగా మార్చిన తొలితరం నాయకుల్లో ఆయన ఒకరు. రాజకీయాల్లో ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా, మళ్లీ పుంజుకోవడానికి ఆయన అనుసరించే వ్యూహాలు, పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరిచే తీరు అధ్యయనార్హం. పాలిటిక్స్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఆయన రాజనీతి ఎప్పుడూ అభివృద్ధి చుట్టూనే తిరుగుతుంది. అభివృద్ధి అనేది కేవలం ప్రాజెక్టుల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అనే భావన ఆయన పాలనలో స్పష్టంగా కనిపిస్తుంది. అభివృద్ధి జరిగితేనే సంక్షేమం సాధ్యం అన్నది ఆయన సిద్ధాంతం. కియా మోటార్స్, శ్రీసిటీ విభజన తర్వాత కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి కియావంటి అంతర్జాతీయ సంస్థలను తీసుకురావడం ఆయన రాజకీయ ముద్రకు నిదర్శనం. చంద్రబాబు రాజకీయాలు ఒక చదరంగం కావచ్చు, కానీ అభివృద్ధి అనేది ఆయనకు ఒక జీవితాశయం. అమరావతి పునాదులనుండి ఆధునిక సాంకేతికత వరకు ఆయన వేసిన ప్రతి అడుగూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్దేశించే ఒక మైలురాయి.



చంద్రబాబు పరిపాలనా దక్షత అపూర్వం, అద్భుతం. 90 కాలంలోనే ఐటీ రంగం ప్రపంచాన్ని ఏలుతుందని గుర్తించి, హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చారు. హైటెక్ సిటీ నిర్మాణం, అంతర్జాతీయ విమానాశ్రయంవంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనాలు. చంద్రబాబు సాంకేతికతతో పాలనను మిళితం చేసిన మోడల్ ప్రపంచమంతా ప్రశంసించింది. చంద్రబాబు చేపట్టిన సంస్కరణలకు, నూతన విధానాలకు, సాధించిన అభివృద్ధికి జాతీయంగా, అంతర్జాతీయంగా విశ్వఖ్యాతి లభించింది. తెలుగువారు ప్రపంచ నలుదిశలా వృత్తి ఉద్యోగాలలో రాణించి ఎంటర్ ప్రెన్యూర్లుగా ఎదగడానికి చంద్రబాబే కారణం. ఆయన విలక్షణ రాజకీయవేత్తగా ప్రపంచవ్యాప్తంగా విశ్వఖ్యాతి పొందారు. హైటెక్ సీఎంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పితామహుడిగా దేశ విదేశాలు తిరిగి అనేక కంపెనీలు తెచ్చి విశ్వఖ్యాతి పొందిన చంద్రబాబు.. నేడు ఏఐ, క్వాంటమ్ వ్యాలీవంటి ఆధునిక సాంకేతికను అందుబాటులోకి తెస్తున్నారు. పరిపాలనలో సాంకేతికత ఈ-గవర్నెన్స్ ద్వారా సామాన్యుడికి ప్రభుత్వాన్ని చేరువచేశారు. ఆర్థిక సంస్కరణలు ప్రపంచ బ్యాంకువంటి అంతర్జాతీయ సంస్థలనుండి నిధులు సేకరించి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపారు. సామాజిక సాధికారత రాజకీయం అంటే కేవలం నిర్మాణాలు మాత్రమే కాదని నమ్మి, గ్రామీణ మహిళల కోసం డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేశారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. అభివృద్ధి అంటే కేవలం మౌలిక వసతులు మాత్రమే కాదని, పరిపాలనలో పారదర్శకత, సాంకేతికత వినియోగం కూడా అవసరమని ఆయన ముందుగానే గ్రహించారు. ఈ-గవర్నెన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్‌వంటి సంస్కరణలను ప్రవేశపెట్టి పాలనను ప్రజలకు దగ్గర చేశారు. ప్రభుత్వాన్ని కార్యాలయాల గోడలమధ్య కాకుండా ప్రజల చేతుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ దిశగా ఆయన చేసిన ప్రయోగాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. అంతేకాదు, సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకోవడం చంద్రబాబు రాజకీయ శైలి. పరిస్థితులు ఎంతక్లిష్టంగా ఉన్నా, వాటిని విశ్లేషించి సరైన మార్గం ఎంచుకోవడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం ప్రత్యేకం. అయితే, ప్రతి నాయకుడిలాగే ఆయన ప్రయాణం కూడా విమర్శలతో నిండినదే. కానీ విమర్శలను సవాళ్లుగా స్వీకరించి, వాటిని తనశక్తిగా మార్చుకోవడం ఆయన ప్రత్యేకత.

రాష్ట్ర విభజనవంటి క్లిష్ట పరిస్థితుల్లో సమర్థ నాయకత్వం నిరూపించడం నిజమైన పరీక్ష. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక, పరిపాలనా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి మార్గంలో నడిపించడం చంద్రబాబు సమర్థ నాయకత్వానికి నిదర్శనం. ఆర్థిక లోటు, మౌలిక వసతుల కొరతవంటి సమస్యల మధ్య అమరావతి నిర్మాణంవంటి మహత్తర లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం ఆయన ధైర్యాన్ని, దూరదృష్టిని ప్రతిబింబిస్తుంది. ఒక కొత్త రాజధానిని ప్రపంచస్థాయిలో నిర్మించాలనే సంకల్పం ఆయన రాజకీయ ఆలోచనల విస్తృతిని తెలియజేస్తుంది. చంద్రబాబు రాజనీతిలో అమరావతి ఒక అత్యున్నత శిఖరం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పం, మౌలిక వసతుల అభివృద్ధిపై ఆయన పెట్టిన దృష్టి ఇవి రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు. కేవలం ఒక నగరాన్ని నిర్మించడం మాత్రమే కాదు, ఒక రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టడం ఆయన లక్ష్యం. ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతులనుండి దాదాపు 33,000 ఎకరాల భూమిని సేకరించడం ఆయన రాజనీతికి నిదర్శనం. ఎటువంటి బలవంతం లేకుండా రైతులను ఒప్పించడం ఒక గొప్ప పరిపాలనా విజయం. ప్రపంచస్థాయి డిజైన్ సింగపూర్, జపాన్‌వంటి దేశాల సహకారంతో అమరావతిని తొమ్మిది నగరాల సమాహారంగా తీర్చిదిద్దేలా ప్లాన్ చేశారు. కృష్ణానది తీరాన పర్యావరణానికి ముప్పు కలగకుండా, నీరు మరియు పచ్చదనానికి ప్రాముఖ్యతనిస్తూ సస్టైనబుల్ సిటీగా దీనిని రూపొందించారు. అమరావతి కేవలం అడ్మినిస్ట్రేటివ్ రాజధాని మాత్రమే కాదు, అది రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా మారాలన్నది ఆయన విజన్.

రాష్ట్ర రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ రాజకీయాల్లో కూడా చంద్రబాబు ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. సమాఖ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి, అభివృద్ధి నమూనాలను దేశానికి పరిచయం చేయడం వంటివి ఆయనను జాతీయ నాయకుడిగా నిలబెట్టాయి. కూటమి రాజకీయాలు, జాతీయస్థాయిలో ఎన్డీయే లేదా యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో ఆయనది కీలక పాత్ర. ప్రాంతీయ పార్టీల బలాన్ని ఢిల్లీ వేదికపై చాటిచెప్పిన నాయకుడు ఆయన. క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమీకరణాలను సృష్టించి, పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకోవడం చంద్రబాబు ప్రత్యేకత. కూటమి రాజకీయాల్లో ఆయన చూపిన చాణక్యత్వం, సమయానుకూలంగా తీసుకున్న నిర్ణయాలు అవి ఆయనను జాతీయ స్థాయిలో ప్రభావవంతమైన నాయకుడిగా నిలబెట్టాయి. కేంద్ర రాజకీయాల్లో కీలక సమయంలో ఆయన పాత్ర, దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దేశ రాజకీయ సమీకరణాల్లో కీలక సమయంలో నిర్ణయాలు తీసుకుని తన ప్రభావాన్ని చాటుకున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడమే కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో సైతం పార్టీని, రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన వ్యూహకర్త ఆయన. మొత్తంగా చూస్తే, చంద్రబాబు నాయకత్వం, పరిపాలన ఒక పాఠశాల. వ్యూహాలు ఎలా రచించాలి? అభివృద్ధి ఎలా సాధించాలి? సంక్షోభాలను ఎలా ఎదుర్కోవాలి? అనే విషయాల్లో ఆయన ప్రయాణం ఒక మార్గదర్శకం. అందుకే ఆయనను "రాజనీతి కోవిదుడు"గా పిలవడం ఒక అలంకార పదం మాత్రమే కాదు అది ఆయన సాధించిన స్థాయికి ఇచ్చే సరైన గౌరవం. రాజకీయాల్లో మార్పులు సహజం. కానీ మార్పులను ముందుగానే అంచనా వేసి, వాటిని తన దిశగా మలచగలిగిన నాయకుడే నిజమైన రాజనీతి కోవిదుడు. ఆ నిర్వచనానికి సజీవ సాక్ష్యం నారా చంద్రబాబు నాయుడు. ఏదిఏమైనా ప్రణాళికాబద్ధమైన కృషి, ఘనమైన లక్ష్యంతో రోజుకు 18 గంటలు ఏకబిగిన పనిచేయడం సీఎం చంద్రబాబుకే సాధ్యం. నదుల అనుసంధానంలో విజయుడు, రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంలో సాధకుడు, మోటివేటర్, యువతకు మార్గదర్శకుడు. నిరంతరం జనంలోనే, జనంతోనే వుంటూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు. రాజనీతిజ్ఞుడు సీయం చంద్రబాబు నాయుడికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

- నీరుకొండ ప్రసాద్

జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

## మహానాడు స్థల పరిశీలనలో ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది మే 27, 28, 29 తేదీలలో నిర్వహించే తెలుగుదేశంపార్టీ మహానాడు కార్యక్రమం ఈ సంవత్సరం ఉత్తరాంధ్రలో జరిపే నిమిత్తం విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో స్థల పరిశీలనకు వచ్చిన టీడీపీ నాయకత్వం, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్, ఏపీ స్టేట్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, విజయనగరం, శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త పెళ్ళకూరి శ్రీనివాసన్‌రెడ్డి, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణరాజు టీంకి విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు స్వాగతం పలికారు. అనంతరం మహానాడు స్థల పరిశీలనకై ఎచ్చెర్ల నియోజకవర్గం పైడి భీమవరం, నెలివాడ దగ్గర హైవేకి ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాలలో మహానాడు కార్యక్రమం చేయటానికి, భారీ బహిరంగ సభతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం జరుపుకునే మహానాడు పండుగను ప్రధమంగా ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విజయనగరం పార్లమెంటు పరిధిలో జరపటానికి సీఎం, మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో పాటు టీడీపీ నాయకత్వాన్ని ఉత్తరాంధ్రకి పంపించి స్థల పరిశీలన చేయించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.

## గిరిజన ప్రాంతాల్లో "మాతృరక్ష"

●ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా 108 సేవల అద్భుత మానవీయ కార్యక్రమం



నవ్యాంధ్రప్రదేశ్ విజనరీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, 108 అత్యవసర సేవలు (భవ్య హెల్త్ కేర్) ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లోని 500 మంది గర్భిణీ స్త్రీలకు మాతృత్వపు కానుకగా 20 లక్షల విలువైన సమగ్ర ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్నాము. ఒక్కో లబ్ధిదారునికి అందజేసే 4,000 విలువైన ఈ కిట్‌లో తల్లి ఆరోగ్యానికి అవసరమైన ప్రోటీన్ పౌడర్, బాదం, కిస్మిస్, పప్పుధాన్యాలు వంటి పౌష్టికాహారంతో పాటు, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు మరియు నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ కోసం మానిటరింగ్ కార్డును పొందుపరిచాము. గర్భిణీలలో వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించేందుకు శానిటరీ న్యాప్కిన్స్, యాంటీ-సెప్టిక్ సబ్బులు, హ్యాండ్ వాష్, టవల్ మరియు వెచ్చని దుప్పటిని కూడా అందిస్తున్నాము. అంతేకాకుండా, పుట్టబోయే శిశువు సంరక్షణ కోసం ప్రత్యేకంగా బేబీ డ్రెస్సులు, న్యాపీస్, బేబీ బ్లాంకెట్, ఆయిల్ మరియు సబ్బులతో కూడిన పూర్తి సెట్‌ను ఈ కిట్‌లో చేర్చడం జరిగింది. మారుమూల తండాల్లోని గర్భిణీలకు 108 అంబులెన్స్ సిబ్బంది నేరుగా వెళ్లి ఈ కిట్లను అందజేస్తూ, వారికి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా నాయకుడి పుట్టినరోజున ఒక గొప్ప మానవీయ సంకల్పానికి 108 సేవలు పునరంకితమయ్యాయి. ఈ సేవా కార్యక్రమం కేవలం కిట్ల పంపిణీకే పరిమితం కాకుండా, గిరిజన ప్రాంతాల్లో మాతా-శిశు మరణాల రేటును (MMR & IMR) తగ్గించాలనే ఉన్నత లక్ష్యంతో చేపట్టబడింది. 108 అంబులెన్స్ పైలట్లు మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు (EMT) ప్రతి గర్భిణీకి అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలను ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించడంతో పాటు, ప్రసవ సమయానికి ముందే వారిని సురక్షితంగా ఆసుపత్రులకు చేర్చేలా భరోసా కల్పిస్తున్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది : గోరంట్ల

రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా మూడోసారి తనకు అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. "టీడీపీ కోసం కృషి చేస్తోన్న నాకు సముచిత గౌరవం ఇచ్చారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పోలవరం, అమరావతి నిర్మాణాల్లో కేంద్రం ఎంతో సహకరిస్తోంది. వైసీపీ మాజీ ఎంపీ భరత్ చేస్తోన్న తప్పుడు ప్రచారాలు ఆపాలి. గతంలో టీడీపీ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను భరత్ ఆపేశారు. రాజమహేంద్రవరంలో ప్రస్తుతం రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. జగన్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏ మాత్రం లేదు" అని అన్నారు.

# ఏపీని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**● స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్రానికి ఆదాయం : పట్టాభిరాం**



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ జిల్లా పర్యటనలో భాగంగా చీపురుపల్లి, రాజాం పట్టణాల్లో పర్యటించారు. ముందుగా చీపురుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్రానికి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బడ్జెట్‌లో రెవెన్యూ ఆర్జించే శాఖగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడం జరుగుతుందని దానికి ప్రత్యామ్నాయంగా ఉత్పత్తి చేస్తున్న వస్తువులకు కావలసిన ముడిసరుకు ప్రస్తుతం విదేశాల నుండి దిగుమతి చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతంలో విస్తారంగా పండుతున్న మొక్కజొన్న పంట వ్యర్థాలతో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ పదార్థాల తయారీ ముడిసరుకు యూనిట్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంత రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందన్నారు. 2047 డాక్యుమెంట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేర్చడం జరిగిందని, ప్రజల ఆరోగ్యం బాగుంటేనే ఆ ప్రాంత అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వ సమయంలో పేరుకుపోయిన కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తరలింపు జరుగుతుందని, భవిష్యత్తులో డంపింగ్ యార్డులలో చెత్త నిల్వ లేకుండా రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో 107 వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రామీణ ప్రాంతంలో 210 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో 7 సెంటర్లు, గరివిడిలో ఒకటి ప్రాసెసింగ్ యూనిట్లు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించుటకు తక్కువ ఖర్చుతో రూపొందిస్తున్న మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం చేయాలని అధికారులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ ఆదేశించారు. తొలుత చీపురుపల్లి పట్టణంలో మోడల్ మ్యాజిక్ డ్రైను నిర్మించి భవిష్యత్తులో నియోజకవర్గం మొత్తానికి విస్తరించాలన్నారు. సంపద తయారీ కేంద్రాల ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల టన్నుల వర్మి కంపోస్ట్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని, మార్ఫెడ్ ద్వారా రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా తక్కువ ధరకు రైతులకు వర్మి కంపోస్ట్ సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో 69.8 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా విజయనగరం జిల్లాకు 10.55 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ రథం ద్వారా ప్లాస్టిక్ కొనుగోలు చేసి సరుకులు అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ప్రతి కిరాణా దుకాణంలో కూడా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలన, పారిశుద్ధ్య కార్యక్రమ చర్యల్లో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో పబ్లిక్ మరియు కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

## గంగందోరావలస గ్రామ ప్రజల సమస్యలపై మంత్రి తక్షణ స్పందన



పార్వతీపురం (చైతన్యరథం): పాచిపెంట మండలం మోసూరు పంచాయతీ పరిధిలోని గంగందోరావలస గ్రామ ప్రజలు తమ గ్రామ సమస్యలను తెలియజేయడానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని కలిశారు. గ్రామంలో రోడ్ మరియు తాగునీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వివరించారు. ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రారంభించిన రోడ్ మరియు తాగునీటి పనులు మధ్యలోనే ఆగిపోయాయని, అందువల్ల గ్రామ ప్రజలు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రికి వినిపించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, గంగందోరావలస గ్రామానికి రోడ్ మరియు తాగునీటి సదుపాయం తక్షణమే కల్పించాలని ఆదేశించారు. గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలూరు ప్రజల అభిమానాన్ని మర్చిపోను : ఎంపీ పుట్టా మహేష్



ఏలూరు (చైతన్యరథం): తాను నిష్కళంకితుడననీ, హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తన పాత్ర ఏమీ లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఒక ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీకి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొన్న తరువాత ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం తొలిసారిగా ఏలూరులో అడుగు పెట్టారు. మధ్యాహ్న 12.40 సమయంలో ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంకు చేరుకున్న ఎంపీకి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడకు వచ్చిన మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ తప్పని, డ్రగ్స్ కేసు విచారణలో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. కేసు ఇంకా విచారణ దశలోనే ఉన్నందున దానిపై ఎక్కువగా మాట్లాడలేనని, మీడియా సంయమనం పాటించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. తాను ఏ తప్పు చేయకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో మనస్తాపానికి గురయ్యానని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. కష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంటు అభివృద్ధికి అంకితమై పని చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

**ఎంపీలను కలిసిన ఎమ్మెల్యేలు, నేతలు..**

దాదాపు 40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, రోషన్ కుమార్, ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు.

**ఎంపీకి భారీ స్వాగతం..**

ఉదయం 10.40 సమయంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి బయటకు రాగానే అభిమానులు పూలవర్షం కురిపించారు. వారి ప్రేమాభిమానాలతో తడిసి ముద్దైన ఎంపీ కాసేపు భావోద్వేగానికి గురయ్యారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# ఈ ఏడాది రాష్ట్రంలో లక్ష మందికి ఉద్యోగాలు : కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని




తెనాలి (చైతన్యరథం): యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, ఈ ఏడాది నైపుణ్య శిక్షణ ద్వారా రాష్ట్రంలో లక్ష మందికి ఉద్యోగాలు అందించనుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా జనరల్ డ్యూటీ అసిస్టెంట్లుగా నైపుణ్య శిక్షణ పొందిన 105 మంది విద్యార్థినులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ శిక్షణ నిమిత్తం ఒక్కో విద్యార్థినిపై రూ.75 వేలను ఖర్చు చేస్తున్నాయన్నారు. కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా అందరికీ విజయవాడ పరిసరాల్లోనే ఉద్యోగాలు అందిస్తున్నామని, వైద్యశాలల్లో అందించే సేవ వారిని ఉన్నత స్థాయికి చేరుస్తుందన్నారు. బలమైన సంకల్పంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. రానున్న మూడేళ్లు ఇక్కడ నిరంతరాయంగా శిక్షణ కొనసాగుతుందని, ప్రతి మూడు నెలలకు నూరు మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు అందిస్తామని వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... నైపుణ్య శిక్షణ ద్వారా నేరుగా ఉపాధి అందించిన తీరు స్ఫూర్తిదాయకమని, అందరి తరుపున కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న, సీడ్ ఏపీ సీఈవో నారాయణస్వామి, ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, సీడ్ ఏపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎగ్జాల్ట్ సాఫ్ట్ కంపెనీ వ్యవస్థాపక అధ్యక్షుడు సునీల్ ముసులూరి తదితరులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థినులు తాము శిక్షణ పొందిన తీరును వివరించి, ఉద్యోగాలు సైతం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాలపురం టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నాయకులు



గోపాలపురం (చైతన్యరథం): రాష్ట్రానికి దిక్సూచిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేసేందుకు వైసీపీ కార్యకర్తలు ముందుకు రావడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వ్యాఖ్యానించారు. ఆదివారం ద్వారక తిరుమల మండలం, పోతేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ అనిల్‌తో పాటు ఆయన అనుచరులు ఎమ్మెల్యే వెంకటరాజు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే... టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలో చేరడం శు భసూచికమన్నారు. రాష్ట్రానికి దశదిశ చూపించే భవిష్యత్త నాయకుడిగా నారా లోకేష్ నిలవడం ఖాయమనే విషయం ప్రజల్లో బలోపేతం అయిందన్నారు. అభివృద్ధిని కాంక్షించే వారు తమతో కలిసి రావాలని, వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సహకరించాలని ఎమ్మెల్యే మద్దిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ చేపట్టిన ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ




ప్రత్తిపాడు (చైతన్యరథం): ప్రత్తిపాడు మండలంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చారు. బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతిఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే అక్కడికక్కడే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## కొండపల్లి కళాకారులకు అండగా ఉంటాం: ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): కొండపల్లి కొయ్య బొమ్మల ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో జరుగుతున్న 'బొమ్మల మేళా' రెండో రోజు వేడుకలకు ఆయన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని బొమ్మల తయారీని పరిశీలించి, కళాకారులతో మాట్లాడుతూ... తెలుగువారి సంస్కృతిని ప్రతిబింబించే కొండపల్లి బొమ్మలకు ప్రాణం పోసే కళాకారులు మన ప్రాంతానికి గర్వకారణమని ఎంపీ చిన్ని కొనియాడారు. తరతరాలుగా ఈ కళను నమ్ముకుని జీవిస్తున్న వారి నైపుణ్యం అద్భుతమని, కనుమరుగవుతున్న ఈ వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పొనికి కర్ర లభ్యత నుంచి విక్రయాల వరకు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కళాకారుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తామని, కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా అమ్మకాలను పెంచి, ప్రతి కళాకారుడి కుటుంబంలో వెలుగులు నింపడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. బొమ్మల మేళా వంటి ఉత్సవాలు కళాకారులకు మంచి గుర్తింపును, ప్రోత్సాహాన్ని ఇస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... ఎంపీ శివనాథ్ చొరవతో కొండపల్లి ప్రాంతానికి, ఇక్కడి కళాకారులకు మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ ఈ మేళాకు విచ్చేసి కళాకారులకు ధైర్యం చెప్పడం శు భపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకై చేపట్టిన సైకిల్ యాత్రను అభినందించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం (చైతన్యరథం): దండి మార్చ్ 2.0 కార్యక్రమంలో భాగంగా 13 రోజులు నిరంతరంగా జరుగుతున్న సైకిల్ యాత్ర తిరుపతి నుండి విశాఖపట్నం వరుకు 1000 కిలోమీటర్లు మేర సాగే సైకిల్ యాత్ర ఆదివారం మార్గమధ్యంలో పెద్దాపురం రాజప్ప క్యాంప్ ఆఫీస్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ... నేటి యువత డ్రగ్స్ నిర్మూలనకు నడుం బిగించాలని, మాదిగ ద్రవ్యాల రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, వైబ్రేట్ అఫ్ కలం అధినేత విజయ కలాం చేపట్టిన ఈ కార్యక్రమం జయ రథం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైబ్రేట్ ఆఫ్ కలాం టీం సభ్యులతో పాటు బొందల రామలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజల ఆశలు, ఆలోచనలు, ఆకాంక్షలు నిజం చేసే ఏకైక రాజకీయ నాయకుడు చంద్రబాబునాయుడు

**●దూరదృష్టి.. పట్టుదల.... ప్రజాసేవపై అంకిత భావం... కలిగిన చంద్రబాబునాయుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రపంచ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రాజకీయ దురంధరుడు. విద్యార్థులకైనా, తలపండిన రాజకీయ నాయకులకైనా ఆయన ఆలోచనలు నిత్య పాఠ్యాంశాలు. చంద్రబాబు.. ఈ పేరు కోట్ల మందికి స్ఫూర్తి.. ప్రజల ఆశలు.. ఆకాంక్షలు.. ఆలోచనల్ని సాకారం చేసే రాజకీయ చైతన్య దీప్తి చంద్రబాబు. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం ఆరంభించి.. జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తిరుగులేని నాయకుడు. అవినీతి, దోపిడీలను నమ్ముకున్న రాజకీయ నేరస్తుల పాలిట సింహస్వప్నం. అభివృద్ధి అనే పదానికి ప్రతిరూపం.. సంక్షేమ పథకాల రూపకర్త. ఆధునిక పాలనా విధానాలు.. పరిపాలన సంస్కరణలకు ఆద్యుడు. కాలం కంటే వేగంగా భవిష్యత్‌ను అంచనా వేయడంలో దిట్ట చంద్రబాబు. రాజకీయ వైకుంఠపాళిలోని విషసర్పాలను దాటుకొని, ప్రజాబలంతో ఎదిగిన తిరుగులేని డైనమిక్ పొలిటీషియన్. హైదరాబాద్‌ను ఐటీహబ్‌గా మలిచిన దార్శనికుడు... అమరావతిని విశ్వ నగరంగా, ఏఐ, క్వాంటమ్ సాంకేతికతల డెస్టినేషన్‌గా మారుస్తున్న విజనరీ లీడర్ చంద్రబాబు. పోలవరం సాధకుడు.... నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పాటుపడుతున్న నిత్య శ్రామికుడు. దూరదృష్టి.. పట్టుదల.... ప్రజాసేవ పట్ల అంకిత భావం... కలిగిన ప్రగతి కాముకుడు, రాష్ట్ర నాయకుడు, తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి ప్రజల ప్రియతమ నాయకుడు, చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను." అని మాజీ మంత్రి ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పోరాటయోధులు సర్దార్ గౌతు లచ్చన్న : టీడీపీ ఎమ్మెల్యే నసీర్



గుంటూరు తూర్పు (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ ఎదురుగా గల ఆయన విగ్రహానికి, స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రజాహితసేవకుడు అయిన సర్దార్ గౌతు లచ్చన్న సాధారణ కుటుంబంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆయనలో దేశభక్తి, సామాజిక చైతన్యం బలంగా ఉండేదని, మహాత్మా గాంధీ ఆలోచనలతో ప్రేరణ పొందిన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఆయన అనేక సార్లు జైలు శిక్ష అనుభవించారని, అయినప్పటికీ దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అందుకే గౌతు లచ్చన్నను "సర్దార్"అని పిలిచేవారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గౌతు లచ్చన్న గారు ప్రజల సేవను కొనసాగించారన్నారు. రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఆయన ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం గౌతు లచ్చన్న చేసిన కృషి అపారమైనదని అన్నారు. రాజకీయ రంగంలోనూ గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి, పరిష్కారాల కోసం పోరాడారని వివరించారు. నిజాయితీ, నిబద్ధత, పారదర్శకత ఆయన నాయకత్వ లక్షణాలని తెలిపారు. లచ్చన్న జీవితం గొప్ప పాఠం నేర్పుతుందని, ధైర్యం, పట్టుదల, నిబద్ధత ఉంటే మనం ఎంత పెద్ద లక్ష్యాన్నైనా సాధించగలమని చెప్పారు. ప్రతి ఒక్కరూ సర్దార్ గౌతు లచ్చన్న సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రత్తిపాటి

●వంకాయలపాడు, మైదవోలు గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి

●బ్రిక్స్ పరిశ్రమలో సూర్య ఘర్ కింద ఏర్పాటుచేసిన సోలార్ యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

●రూ.10 లక్షలతో నిర్మించే డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన



చిలకలూరిపేట (చైతన్యరథం): నీటిభద్రత.. సాగునీటి సంఘాల బాధ్యతలో భాగంగా మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం యడ్లపాడు మండలం మైదవోలు గ్రామంలో చేపట్టిన నీటివనరుల సంరక్షణ పనుల్ని ప్రారంభించారు. స్థానిక చెరువులోని గుర్రపుడెక్క, చెత్త తొలగింపు పనుల్ని దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం మైదవోలులోని నక్క కోటేశ్వరరావు బ్రిక్స్ పరిశ్రమలో సూర్య ఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన 25 కిలోవాట్స్ సోలార్ ఎనర్జీ యూనిట్‌ను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. చివరిగా వంకాయలపాడులో రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ డ్రైన్ నిర్మాణ పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, షేక్ బుజ్జే, సద్దాం, గ్రామ నాయకులు నక్క కోటేశ్వరరావు, నక్క పోతురాజు, పిచేశ్వరరావు, షేక్ నాగూర్, మస్తాన్ వలి, సాంబశివరావు, కపాలి, అదం, టీడీపీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభ్యున్నతి కోసం లచ్చన్న చురుగ్గా పనిచేశారు : దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): భావిత రాలకు స్ఫూర్తిదాయకం సర్దార్ గౌతు లచ్చన్న అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం గొల్లపూడి కార్యాలయంలో లచ్చన్న వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నేతలతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా, మంత్రిగా సుదీర్ఘ కాలం చట్టసభల్లో ప్రజాగొంతుకై ప్రాతినిధ్యం వహించారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాల్లో వ్యవసాయ శాఖ, కార్మికశాఖల మంత్రిగా పనిచేశారని, తన గురువు ఎన్జీ రంగా కోసం తాను రాజీనామా చేసి శ్రీకాకుళం నుంచి రంగాను ఎంపీగా గెలిపించిన ఘనతను దక్కించుకున్నారన్నారు. హరిజన సేవా సంఘాన్ని స్థాపించి, వారి కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుగ్గా పనిచేశారని తెలిపారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా అఖిల భారత కిసాన్ సభను నిర్వహించిన ఘనత ఆయనదేనని తెలిపారు. రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలవడమే కాకుండా రైతుల హక్కులను కాపాడటానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి లచ్చన్నని ఉమా కొనియాడారు. లచ్చన్న ఆదర్శాలకు అనుగుణంగా టీడీపీ బీసీలకు ప్రాధాన్యత కల్పించడం, ఆయన కుమారుడు శివాజీ, మనుమరాలు శిరీషలు కూడా టీడీపీలో ఎమ్మెల్యేలుగా పార్టీపదవులు ఇచ్చి గౌరవించిందన్నారు.

## విజయవాడలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఆదివారం ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ... సామాజిక బాధ్యతతో భాగంగా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం బ్యాంక్ ధ్యేయమని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడకుండా చలివేంద్రాల ఏర్పాటు చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. కేడీసీసీ బ్యాంక్ రైతులు, మహిళలు, గ్రామీణాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కూడా అదే దిశలో కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే బొండా శ్రీకారం



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని వాంబే కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.75 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. నిరుపేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎంపీ కేశినేని శివనాథ్... తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి కేటాయించిన రూ.75 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పేద క్రైస్తవ సోదరులు మరియు బడుగు బలహీన వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి, పాస్టర్స్ అసోసియేషన్ విన్నపం మేరకు ఎంపీ కేశినేని చిన్ని తక్షణమే స్పందించి తన ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా ఈ భారీ మొత్తాన్ని కేటాయించారు. ఈ నిధులతో నిర్మించబోయే క్రిస్టియన్ కన్వెన్షన్ సెంటర్ అందుబాటులోకి రావడం వల్ల స్థానిక నిరుపేదలు తమ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు మరియు ప్రార్థనలను అతి తక్కువ ఖర్చుతో గౌరవప్రదంగా నిర్వహించుకోవడానికి వీలవుతుందని ఎంపీ తెలిపారు. విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ సమన్వయంతో ముందుకు సాగుతున్నారని, కూటమి ప్రభుత్వ హయాంలో నిధుల కొరత లేకుండా ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందజేస్తామని నేతలు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కంచి దుర్గ, టీడీపీ సీనియర్ నాయకులు నవనీతం సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జి కంచి ధనశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ బెవర సూరి, నాగరాజు కూటమి పార్టీల నాయకులు, పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గాబేరియాల్,రత్నబాబు ,ఆదిబాబు, వాసు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం వినుకొండ నియోజకవర్గంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల షెడ్యూల్‌ను విడుదల చేస్తూ, ఉదయం 8 గంటలకు దేవాలయాల్లో సర్వమత ప్రార్థనలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం 9 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, 9:30 గంటలకు చీఫ్ విప్ కార్యాలయంలో కేక్ కటింగ్, ఉదయం 9:30 గంటలకు మానవతా దృక్పథంతో అవయవ దాన శిబిరం, 10 గంటలకు పేదలకు తోపుడు బండ్ల పంపిణీ ఉంటుందని వివరించారు. ఉదయం 11 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ వేడుకలు, 11:45 గంటలకు అన్నా క్యాంటీన్ విజిట్ నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు యువతతో ప్రత్యేకంగా యూత్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో అభిమానులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు భారీగా తరలివచ్చి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

## మహిళా బిల్లు వ్యతిరేకులు, భారత వికాసానికి వ్యతిరేకులు

●రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్షాలు చరిత్రహీనులు... ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపాటు



గుంటూరు (చైతన్యరథం): ఏ దేశంలో స్త్రీలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారో, ఆ దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందని, మహిళా బిల్లు వ్యతిరేకులు, భారత వికాసానికి వ్యతిరేకులు అని, పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు చరిత్రలో చరిత్రహీనులుగా మిగిలిపోతాయని, మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించే శక్తులను మహిళలే తిప్పికొట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుపై దేశవ్యాప్తంగా మహిళలు ఎంతో ఆశతో ఎదురు చూశారని, ఇది ఒక్కరోజు కల కాదు, దాదాపు మూడు దశాబ్దాలుగా మహిళలు ఎదురుచూస్తున్న చారిత్రాత్మక అవకాశం అని గుర్తు చేశారు. అయితే, సరైన కారణాలు లేకుండా కేవలం రాజకీయ ఎజెండాతో ప్రతిపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టడమే కారణంగా వ్యతిరేకించడం తప్ప, ప్రతిపక్షాల వద్ద స్పష్టమైన అభిప్రాయం లేదని విమర్శించారు. 33% బదులు 50% కావాలని, డిలిమిటేషన్ వల్ల దక్షిణ భారతానికి అన్యాయం జరుగుతుందని అపోహలు సృష్టించడం ప్రజలను తప్పుదారి పట్టించడం మాత్రమేనని అన్నారు. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన వివరణ ఇచ్చినా ప్రతిపక్షాలు పట్టించుకోలేదని తెలిపారు. మహిళలు జనాభాలో సగం ఉన్నప్పటికీ, రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. మహిళల సమస్యలు మహిళల ద్వారానే ప్రతిఫలించాలంటే, రాజకీయాల్లో వారి భాగస్వామ్యం తప్పనిసరి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మహిళల సూచనలు, ఆలోచనల ఆధారంగా పాలసీలు రూపుదిద్దుకుంటేనే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని వివరించారు. పార్లమెంట్‌లో ఈ బిల్లును వ్యతిరేకిస్తూ కొందరు మహిళా నేతలు ఆనందం వ్యక్తం చేయడం చూసి బాధ కలిగిందని, "ఒక మహిళ మరో మహిళకు మద్దతు ఇవ్వకపోవడం బాధాకరం" అని అన్నారు. ఇది మహిళల పట్ల చేసిన ద్రోహమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు.

## పార్టీ పటిష్టత కోసం మరింతగా పనిచేస్తా : వై.వి.బి రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు (చైతన్యరథం): పార్టీ పటిష్టత కోసం మరింతగా పనిచేస్తానని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులుగా వై.వి.బి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. నాపై నమ్మకంతోనే జాతీయ ఉపాధ్యక్షులుగా పార్టీ నియమించడం జరిగిందని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులుగా వై.వి.బి రాజేంద్రప్రసాద్ నియామకాన్ని హర్షిస్తూ ఉయ్యూరులోని టీడీపీ నాయకులు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్ విజినరీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలి



అవనిగడ్డ (చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల్లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. ఆదివారం అవనిగడ్డలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖరస్వామి వారి దేవస్థానంలో, మోపిదేవిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మండలి వెంకట్రామ్ పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే

కావలి (చైతన్యరథం): స్వాతంత్ర సమరయోధులు,సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా, కావలి పట్టణంలో నివాళి కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రంక్ రోడ్డులోని లచ్చన్న విగ్రహానికి టీడీపీ పట్టణ కమిటీ నాయకులు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న ఆశయాలను ఎమ్మెల్యే గుర్తుచేసుకుంటూ... సమాజ సేవ, ప్రజాహితం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నా ఇంటి ఆడపడుచులకు సారె అందిస్తున్నా : ఎంపీ వేమిరెడ్డి

**●మహిళా ఉద్యోగినుల మధ్య ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**●మహిళలకు విపిఆర్ ఆత్మీయ పలకరింపు**




నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వేలాది మంది మహిళా ఉద్యోగినులు తరలివచ్చి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఎంపీ వేమిరెడ్డి కేక్ కట్ చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని శానిటేషన్, అంగన్వాడీ, మెడికల్, రెవెన్యూ, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ వంటి అన్ని శాఖల మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికుల నుండి తహసీల్దార్ల వరకు, ఆశా వర్కర్ల నుండి వైద్యుల వరకు అందరూ ఒకే వేదికపైకి రావడం విశేషం. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రతి మహిళా ఉద్యోగినికి 'సారె' అందజేసి తన సోదరభావం చాటుకున్నారు. 20న సీఎం చంద్రబాబు జన్మదినం ఉన్న నేపధ్యంలో ప్రతి మహిళను గౌరవిస్తూ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయాల్లోకి వచ్చాక తన పుట్టినరోజును ఇంత మంది అక్కచెల్లెళ్ల మధ్య, ఒక కుటుంబ వాతావరణంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సేవ చేయాలనే సంకల్పానికి అధికారం తోడైతే ప్రజలకు చేరువై మరిన్ని సేవా కార్యక్రమాలు చేయవచ్చనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇకపై ప్రతి ఏటా నా జన్మదిన వేడుకలను ఇలాగే మహిళా ఉద్యోగినుల మధ్య జరుపుకుంటానన్నారు.

**రేపటి నుంచి కోవూరులో విపిఆర్ నేత్ర సేవలు ప్రారంభం**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని రేపటి నుండి కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీ వేమిరెడ్డి ప్రకటించారు. గత ఏడాది నవంబర్ నుండి ఉదయగిరిలో సుమారు 40 వేల మందికి ఉచిత కంటి పరీక్షలు చేసి 22 వేల మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. తానూ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలకు చేరువై సేవ చేయగలుగుతున్నానంటే దానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల సహకారమే కారణమన్నారు. ఇంటిని, ఆఫీసును సమన్వయం చేసుకుంటూ విధి నిర్వహణ పట్ల మహిళా ఉద్యోగినుల అంకితభావం స్ఫూర్తి దాయకమన్నారు.

# మహిళల డిజిటల్ సాధికారతకు బాటలు : ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): మహిళలు ఆర్థికంగానే కాకుండా, సాంకేతికంగా కూడా ముందడుగు వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గిద్దలూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, డ్వాక్రా గ్రూప్ మహిళలకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరికీ సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, ముఖ్యంగా మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత పారదర్శకగా, వేగంగా సాగడానికి ఈ స్మార్ట్ ఫోన్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, గ్రూపు నిర్వహణలో ఈ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, పొదుపు సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంలో అవినీతా? నిరూపిస్తే రాజీనామా చేస్తా

**●వైసీపీకి నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సవాల్**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో నాటే ఒక్కో మొక్కకు రూ.12 వేలు వెచ్చించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని, పచ్చదనం కోసం మొక్కలు నాటిస్తుంటే ఓర్వలేక వైసీపీ జిల్లా ఇన్‌ఛార్జ్ పర్వత్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. 12 అడుగుల ఒక్కో మొక్కకు సంరక్షణతో కలిపి రూ.4 వేలు మాత్రమే ఖర్చు చేస్తున్నామని, ఎమ్మెల్సీ చేసిన ఆరోపణలు అవాస్తవమని నిరూపించేందుకు నేను సిద్ధం అని చెప్పారు. తాను నిరూపించ లేకపోతే డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేస్తానని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. లేదంటే మీ ఆరోపణలు తప్పవని ఒప్పుకుని, మంత్రి నారాయణకి క్షమాపణలు చెప్పండి అంటూ డిమాండ్ చేశారు. సిటీలో వందల కోట్ల నామినేటెడ్ పనులు జరిగాయని చేసిన ఆరోపణలో నిజం లేదని చెప్పారు. రూ.50 కోట్ల నామినేషన్ వర్కులు జరిగినట్టు నిరూపించగలరా? అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ చట్టం ప్రకారమే పన్నుల వసూలు జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ... నెల్లూరు నగరపాలక సంస్థలో మొక్కల పెంపకం పేరుతో భారీగా అవినీతి జరిగిందంటూ ప్రతిపక్ష వైసీపీ సిటీ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం చేసిన ఆరోపణలపై, తీవ్రంగా స్పందించారు నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. మంత్రి నారాయణ ఆయన అనుచరులకు నామినేషన్ పద్ధతిలో కోట్లాది రూపాయల ప్రజాధనం దోచి పెట్టారంటూ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి చేసిన ఆరోపణలను డిప్యూటీ మేయర్ తీవ్రంగా ఖండించారు. ఇందులో వాస్తవం లేదని రూప్ కుమార్‌యాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపణలు నిజమని తేలితే తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటాను. లేకపోతే ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఏమి సమాధానం చెబుతారు అంటూ రూపు కుమార్ ప్రశ్నించారు. ఇవాళ జేమ్స్ గార్డెన్‌లోనే తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రూపు కుమార్ యాదవ్ మాట్లాడారు.

# నెల్లూరు మాగుంట లేఔట్‌లో 19 ఎకరాలు అన్యాక్రాంతం

**●తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సుప్రీం కోర్టులో పోరాటం చేస్తున్నాం**

**●కూటమి ప్రభుత్వంలో ముస్లింలకు అన్ని విధాల అండగా ఉన్నాం**

**●రాబోయే రోజుల్లో ముస్లింలకు మంచి జరిగే విధంగా చర్యలు తీసుకుంటాం**

**●ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని చిన్న బజారులో గల అబ్బాస్ అలీ ఖాన్ మసీదు నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. మొట్టమొదటి నమాజును నూతన మసీదులో చదివారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ... 1985లో అబ్బాస్ అలీ ఖాన్ మసీదును నిర్మించారని, ముస్లింల సంక్షేమం కోసం దాతలు ఈ మసీదుకు అనేక ఆస్తులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని, నెల్లూరులో కూడా అనేక వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతంఅయ్యాయని, నెల్లూరు మాగంట లేఔట్‌లో దాదాపు 19 ఎకరాలు అన్యాక్రాంతం అయ్యిందని తెలిపారు. తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్నామని తెలిపారు. అన్యాక్రాంతమైన ప్రతి అంగుళం భూమిని వెనక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రజల మేలు కోసం ఇచ్చిన భూములను అన్యాక్రాంతం చేయడం సరికాదని అన్నారు. మంత్రి నారాయణ సహకారంతో వక్ఫ్‌బోర్డ్ స్థలంలో 20 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో వరస ఇద్దరు గాల్లో 18 కోట్లతో షాహి మసీదు నిర్మిస్తున్నామని తెలిపారు. హజ్ యాత్రికులకు లక్ష సబ్సిడీ అందిస్తున్నామని, విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు బయలుదేరి వెళ్లారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు అండగా ఉంటామన్నారు.

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన ఆనం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా ఆత్మకూరు నెల్లూరుపాలెం సమీపంలోని ఏఎంసీ ప్రాంగణంలో సీఎం 76వ జన్మదిన వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. సీఎం చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆయుష్షు కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయుష్షు హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేపథ్యంలో, పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు అందించేందుకు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో 23 మహిళా పొదుపు సంఘాలకు రూ.4.40 కోట్ల బ్యాంకు లింకేజి రుణాల జంబో చెక్కును అందజేయనున్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు కుట్టు యంత్రాలు పంపిణీ చేయడంతో పాటు, గర్భిణులకు సీమంతాలు ఘనంగా నిర్వహించేలా అంగన్వాడీ అధికారులు సిద్ధమయ్యారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్‌బుక్స్, పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారు. సిఆర్డిఏ ద్వారా 158 మంది వీఓఏలకు మొబైల్ ఫోన్లు అందజేయగున్నారు. మంత్రి ఆనం సొంత నిధులతో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులకు ట్రాక్‌సూట్లు పంపిణీ చేస్తారు.

## ఉన్నం సంస్మరణ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత

● చివరి శ్వాస వరకు పచ్చ కండువా దించని నాయకుడు హనుమంతరాయ చౌదరి

●మంత్రి రాంప్రసాద్‌తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత



కళ్యాణదుర్గం (చైతన్యరథం): పార్టీ ఆవిర్భావం నుంచి చివరి శ్వాస వరకు పచ్చ కండువా దించకుండా పనిచేసిన నాయకుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి సంస్కరణ సభలో ఆమె పాల్గొన్నారు. కళ్యాణదుర్గంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె హనుమంతరాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ మీ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలియజేశారు. సంస్మరణ సభకు హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా పలుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమంతరాయ చౌదరి పార్టీ ఆవిర్భావం నుంచి చివరి రోజు వరకు ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. ఒక నాయకుడు పార్టీ పట్ల ఎంత చిత్తశుద్ధిగా ఉండాలి అని చెప్పడానికి హనుమంతరాయ చౌదరే ఉదాహరణ అని అన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పాటు ఆయన పని చేశారని.. తన సొంత ఖర్చులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కార్యకర్తలు చేసిన పోరాటంలో ఆయన కూడా ముందున్నారన్నారు. ఇప్పటివరకు జరిగిన పరిటాల రవి 20 వర్ధంతులకు హాజరైన ఏకైక నాయకుడు హనుమంతరాయ చౌదరి మాత్రమేనని సునీత అన్నారు. ఎప్పుడు కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ.. ఒక కుటుంబ సభ్యుడిగా ఉండేవారన్నారు. తమ కష్టసుఖాల్లో ఎప్పుడు వెన్నంటే నిలిచారని... ఆయన లేని లోటు పార్టీకి మాత్రమే కాకుండా తమకు కూడా వ్యక్తిగతంగా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు.

## రాయదర్గుంలో ప్రగతి పండుగ... నిలిచిపోయిన పనులు ప్రారంభం

●నియోజకవర్గంలో రూ.12 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

●పాల్గొన్న ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు



రాయదుర్గరం (చైతన్యరథం): అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామంలో గత కొంతకాలంగా నిలిచిపోయిన బీసీ బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం పునఃప్రారంభించారు. ఈ భవన నిర్మాణాల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ. 12 కోట్లు మంజూరు చేయడంతో పనులు తిరిగి ఊపందుకున్నాయి. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రగతి పండుగ' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులకు నియోజకవర్గంలో ఘనస్వాగతం లభించింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 2.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

ఈసందర్భంగా గుమ్మగట్ట మండలం గోనబావిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం ప్రభుత్వం వారికోసం పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, అభివృద్ధి కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలను సైతం పక్కన పెట్టి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. అభివృద్ధి ముసుగులో విధ్వంసం సృష్టించిన వారికి 2024 ఎన్నికల్లోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. రఫా..రఫా అంటూ ఈసారి వస్తే గుంత తీసి భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు.

**ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ..** ఈ ప్రాంత రైతాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కాలవ శ్రీనివాసులు కృష్ణా జలాలను భైరవానితిప్ప ప్రాజెక్టుకు తరలించే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారని, దీనిని సకాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ..** ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రంతో ఉన్న సంబంధాలను ఉపయోగించుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి నిధులు తీసుకొస్తున్నారని ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు వంటి విజనరీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఆయన పుట్టినరోజు సందర్భంగా పది రోజుల పాటు నియోజకవర్గవ్యాప్తంగా ప్రగతి పండుగ నిర్వహిస్తున్నట్లు వివరించారు. పది రోజులుగా నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలు సోమవారంతో ముగియనున్నాయన్నారు. సోమవారం నిర్వహించబోయే చండీదేవి హోమంలో పాల్గొనాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు.హనుమంత రెడ్డి, వైస్ ఛైర్మన్ మిద్దింటి దానవేంద్ర, యువత కురుబ రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తుల మనోభావాలతో చలగాటమాడటం సరికాదు

●సోషల్ మీడియా సీఎం చంద్రబాబుపై అవమానక పోస్టులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్న మడకశిర టీడీపీ నాయకులు



మడకశిర (చైతన్యరథం): దేశస్థాయిలో పేరొందిన సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటంపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని టీడీపీ నాయకులు వ్యాఖ్యానించారు. రాష్ట్రం మరియు దేశ రాజకీయాలలో పేరుందిన తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అవమానకరంగా సోషల్ మీడియా ప్లాట్ఫారం ఇంస్టాగ్రామ్ శేఖర్‌రెడ్డి 3646SSS అని అకౌంట్ ద్వారా మానవ విలువలను మరచి అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని మడకశిర పట్టణం పోలీస్ స్టేషన్ నందు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కంప్లైంట్ ఇచ్చారు. శాంతిభద్రతలు విఘాతం కలిగించే విధంగా మరియు వ్యక్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వ్యవహరించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు వారికి డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో అటు వడగాల్పులు... ఇటు పిడుగులతో వర్షాలు

అమరావతి (చైతన్యరథం): వేసవి ఉక్కపోత, వడగాల్పులతో అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ విభాగం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పలు చోట్ల రేపు పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం ఎండ తీవ్రత ఉంటుందని తెలిపింది. రాష్ట్రంలో సోమవారం ఎండ తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలతో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం(20-04-26) పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రేపు 32 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇందులో శ్రీకాకుళం జిల్లా బూర్జ, హిరమండలం, పాతపట్నం, విజయనగరం జిల్లా బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, దత్తిరాజేరు, గజపతినగరం, మెంటాడ, మెరకముడిదాం, రాజాం, రామభద్రాపురం, సంతకవిటి, తెర్లాం, వంగర, పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు,సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాలున్నాయి. అలాగే శ్రీకాకుళంలో ఒకటి, విజయనగరం లో 7, మన్యం లో ఒకటి, పోలవరంలో నాలుగు, అనకాపల్లిలో ఒకటి, తూర్పుగోదావరిలో 2, ఏలూరు జిల్లాలో ఒక మండలంలో వడగాల్పులు వీచేందుకు అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచిస్తోంది. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని తెలిపింది. మరోవైపు ద్రోణి ప్రభావంతో సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు,పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించింది.

## చంద్రబాబు పరిపాలనా దక్షతపై ధర్మచక్రం సినిమా



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షతపై రూపొందించిన డాక్యుమెంటరీని, ఆయన జీవిత విశేషాలతో కూడిన 'ధర్మచక్రం' సినిమాను ఆయన పుట్టిన రోజు సందర్భంగా 13 జిల్లాల్లో ప్రదర్శిస్తున్నట్లు దర్శక, నిర్మాత పసుపులేటి వెంకట రమణ తెలిపారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్లో కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి నిస్వార్థంగా అందిస్తున్న సేవలను ఈ చిత్రం ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిపై జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేలా, వాస్తవాలను తెలియజేయడం కోసమే ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజలంతా ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలని ఆయన కోరారు.

## త్రాగునీటి సమస్యలపై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష



బనగానపల్లె (చైతన్యరథం): మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన బనగానపల్లె నియోజకవర్గ త్రాగునీటి సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం బనగానపల్లె మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్‌లో బనగానపల్లె నియోజకవర్గం త్రాగునీటి సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బనగానపల్లె నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఎస్ఈలు, డీఈఓలు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి సమస్యకు తావు లేకుండా ప్రజలకు త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ఒక్కసారిగా భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లకు మరమ్మత్తులు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పాడైపోయిన బోర్లకు తక్షణమే మరమ్మతు పనులు చేపట్టి పునరుద్ధరణ చేయాలని, అందుకు అవసరమైన తగిన నిధులు సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి కోసం ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదని, గ్రామాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి.. ఆయా గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నీటి నాణ్యత ప్రమాణాలను సైతం పరిశీలించాలని, ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే, అకస్మాత్తుగా ఏదైనా సమస్య తలెత్తినప్పుడు ఒకటి రెండు రోజుల్లో పరిష్కరించవచ్చని అధికారులకు అధికారయంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించేశారు. అందరు సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

ప్రవాసాంధ్ర
చైతన్యరథం






# నవ్యాంధ్ర నిర్మాతకు నీరాజనం

## కువైట్‌లో ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**కువైట్ సిటీ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు కువైట్‌లోని ఫర్వానియా నగరంలో గల దైహీ ప్యాలెస్ హోటల్లో అత్యంత వైభవంగా జరిగాయి. ఏపీ తెలుగు యువత నాయకుడు పఠాన్ ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డి శేఖర్ (ఎన్ఆర్ఐ తెలుగుదేశం) అధ్యక్షత వహించారు.



ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ.. నవ్యాంధ్ర నిర్మాత, అభివృద్ధి ప్రదాత అయిన చంద్రబాబు నాయుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కంచన రెడ్డి శేఖర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా, ముస్లిం మైనారిటీల సంక్షేమ ప్రదాతగా చంద్రబాబు చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ కువైట్ గల్ఫ్ కౌన్సిల్ సభ్యుడు వెంకట్ కోడూరు మాట్లాడుతూ... "సంక్షోభాన్ని కూడా సంక్షేమంగా మార్చగల ధీశాలి చంద్రబాబు. అమరావతి సృష్టికర్త, అపర భగీరథుడు అయిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరం" అని పేర్కొంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

చివరలో టీడీపీ, కూటమి నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కార్యక్రమంలో నబీ రసూల్, జిలాన్, అద్దేపల్లి చిన్న రాజు, పద్మరాజు వేణురాజు, తిరుపతిరాజు, పెద్ద నాగూర్, కిరణ్‌కుమార్ నాయుడు, కట్టా నరసింహానాయుడు, నాని, బాషా, కందల రమేష్, నాగేంద్ర, ఖదురూన్, మందా చలపతి, మల్లికార్జున, చాను, మహబూబ్ బాషా, నాగార్జున, షామీర్ తదితరులు పాల్గొని తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## మెల్బోర్న్‌లో సీబీఎన్ బర్త్‌డే సంబరాలు

**మెల్బోర్న్:** తెలుగు జాతి ప్రపంచ దేశాల్లో సగర్వంగా నిలిపిన విజనరీ లీడర్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలను మెల్బోర్న్ టీడీపీ కమిటీ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి సీబీఎన్ చేసిన విశేష సేవలను కొనియాడారు. చంద్రబాబు దూరదృష్టి, సమర్థ నాయకత్వం ఎంతోమంది సామాన్యుల ఆర్థిక స్థితిగతులను మార్చి వేసిందని చెప్పారు. రాబోయే సంవత్సరాల్లో ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






# యూకేలో సీబీఎన్ జన్మదినోత్సవ వేడుకలు


వెస్ట్ హౌన్స్‌లీలో...


లూటన్ బెడ్ ఫోర్డ్‌లో


సట్టన్‌లో

**లండన్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను యూకేలోని పలు నగరాల్లో పండుగ వాతావరణంలో నిర్వహించారు. యునైటెడ్ కింగ్డమ్‌లోని హౌన్స్లో (వెస్ట్ లండన్), ఈస్ట్ హామ్ (ఈస్ట్ లండన్), లూటన్, బెడ్‌ఫోర్డ్, బర్మింగ్‌హామ్, కోవెంట్రీ, మాంచెస్టర్, మిడిల్స్‌బ్రో, రగ్బీ, సట్టన్, బెల్ఫాస్ట్ నగరాల్లో నగర కమిటీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలని నినాదాలు చేశారు.

**కోవెంట్రీలో...**

కోవెంట్రీలో జరిగిన వేడుకల్లో సిటీ తెలుగు యువత అధ్యక్షుడు లింగ రవితేజ, జయప్రకాశ్, నాయుడు, నాగేంద్ర, కామేష్, నటరాజ్, సందీప్, ప్రవీణ్, బోడే, సతీష్, హరి, కుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**మాల్టాలో...**

మాల్టాలో జరిగిన వేడుకల్లో ముళ్ళపూడి లత, మురళి, రవిరాజు సాగి, షేక్ అజారుద్దీన్, సతీష్ ముళ్ళపూడి, నరేష్ తలపనేని, చాగంటి బ్రహ్మ, సుమంత్ బాబు, పి.వేణుగోపాల్, సుధీర్ రెడ్డి, శ్రీకాంత్ చావా పాల్గొన్నారు.


కోవెంట్రీలో...


మాల్టాలో...


బ్రసెల్స్‌లో...

# 'తానా' ఆపన్నహస్తం

## ఎడిసన్‌లో 600 మందికి ఆహారం పంపిణీ

**ఎడిసన్, న్యూజెర్సీ:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో "స్థానిక సమాజానికి సేవ"లో భాగంగా ఎడిసన్‌లో భారీ స్థాయిలో ఆహార పంపిణీ, వేడి భోజనాల సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మిడిల్సెక్స్ కౌంటీలో సుమారు 600 మంది లబ్ధిదారులకు సహాయం అందించారు. సమాజానికి అవసరమైన సమయంలో అండగా నిలవాలనే 'తానా' సంకల్పాన్ని ఈ కార్యక్రమం మరోసారి ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా వాలంటీర్లు సమష్టి కృషి చేసి వందలాది వేడి భోజనాలను సిద్ధం చేసి అవసరమైన కుటుంబాలకు అత్యవసర సరుకులతో కూడిన గ్రోసరీ బ్యాగులు అందజేశారు. డ్రైవ్-త్రూ విధానంలో క్రమబద్ధంగా పంపిణీ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతంగా సేవలు అందించారు. వంట నుంచి ప్యాకింగ్ వరకు, పంపిణీ నుంచి నిర్వహణ వరకు ప్రతి దశలోనూ వాలంటీర్లు అంకితభావంతో పని చేశారు.

ఈ సేవా కార్యక్రమానికి 'తానా' అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు మద్దతు అందించడం ద్వారా కార్యక్రమం మరింత బలపడి విజయవంతమైంది. వారి మార్గదర్శకత్వం 'తానా' సేవా కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ప్రేరణనిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో 'తానా' న్యూజెర్సీ బృందం కీలక పాత్ర పోషించింది. న్యూజెర్సీ రీజినల్ కో-ఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు సమన్వయంతో కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా




జరిగింది. కోశాధికారి రాజా కసుకుర్తి ఆర్థిక, నిర్వహణ అంశాల్లో తోడ్పడ్డారు. ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక తమ అనుభవంతో కార్యక్రమాన్ని బలోపేతం చేశారు. యూత్



కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి యువతను సమీకరించి కార్యక్రమంలో చురుకైన భాగస్వామ్యం కల్పించగా న్యూయార్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ భరతవరపు కూడా సహకారం అందించారు. అదనంగా రవి మాచెర్ల, సుందర్ బి.గోపినాథ్, దశరథ్, సుధీర్ రాంపురం, వంశీ నరేపలుపు తదితర వాలంటీర్లు తమ సమయం, శ్రమను అంకితం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా పలు హైస్కూళ్ల విద్యార్థులు, రట్గర్స్ ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వంట, ప్యాకింగ్, పంపిణీల్లో చురుగ్గా సేవలందించారు. వారి సేవాభావం ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభ తెచ్చింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే భావనను యువతలో పెంపొందించడం 'తానా' ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంచడమే కాకుండా, సమాజంతో అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని వారు పేర్కొన్నారు.

అవసరమైన వారికి ఆహారం, సహాయం అందించడం ద్వారా 'తానా' మరోసారి తన సేవాభావం చాటుకుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువ లను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, ఎక్కువ మందికి సేవలందించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన వాలంటీర్లు, దాతలు, సహాయకులకు 'తానా' హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.









'నాట్స్' ఆధ్వర్యంలో ఈ నెల 26, వచ్చేనెల 9న

# వావ్ మామ్స్-వండర్ కిడ్స్

**పిట్స్‌బర్గ్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) పిట్స్‌బర్గ్ విభాగం ఆధ్వర్యంలో మాతృత్వాన్ని గౌరవిస్తూ చిన్నారుల ప్రతిభను చాటిచెప్పేలా 'వావ్ మామ్స్ అండ్ వండర్ కిడ్స్' వేడుకలు నిర్వహించనున్నారు. తెలుగు కుటుంబాల మధ్య ఆత్మీయతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఏప్రిల్ 26, మే 9 తేదీల్లో వేడుకలు నిర్వహిస్తారు. తల్లుల సేవలను స్మరించుకుంటూ వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు, పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వివిధ పోటీలను ఈ సందర్భంగా నిర్వహించబోతున్నారు.

ముమ్మర ఏర్పాట్లు:

'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి మార్గదర్శకత్వంలో పిట్స్‌బర్గ్ సమన్వయకర్తలు రవి కొండపి, శిల్పా బోయిన, పిట్స్‌బర్గ్ టీమ్ సభ్యులు ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. బోర్డ్ అండ్ ఈసీ ప్రతినిధులు అనుదీప్ అర్ల, రవి తుమ్మల ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

పిట్స్‌బర్గ్, పరిసర ప్రాంతాల్లోని తెలుగు కుటుంబాల వారంతా ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని 'నాట్స్' ప్రతినిధులు కోరారు. మరిన్ని వివరాలకు నాట్స్ హెల్ప్‌లైన్ నంబర్లు +1-888-4-TELUGU లేదా +1-888-483-5848 సంప్రదించవచ్చు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ www.natsworld.orgను సందర్శించి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# డెలావేర్‌లో తెలుగు వైభవం

**డెలావేర్:** డెలావేర్ వ్యాలీ తెలుగు సంఘం (TAGDV) ఆధ్వర్యంలో పరాభవ నామ ఉగాది సాంస్కృతిక పోటీలు-2026 ఘనంగా జరిగాయి. భారతీయ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన వేడుకలకు విశేష స్పందన లభించింది. రెండొందల మందికి పైగా పోటీదారులు పాల్గొనగా 600 మందికి పైగా ప్రేక్షకులు హాజరై ఉత్సాహంగా వీక్షించారు. పిల్లలు, యువత వివిధ వయో విభాగాల్లో పాటలు, నృత్యాలు, తెలుగు ప్రసంగ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. కార్యక్రమం మొత్తం తెలుగు సంస్కృతి, సంప్రదాయాల సుగంధంతో కళకళలాడింది. సంఘ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, "పోటీలకు లభించిన స్పందన, పిల్లలు చూపిన ప్రతిభ ఎంతో ప్రేరణనిచ్చింది. భవిష్యత్తు తరాలకు తెలుగు భాషా సంస్కృతిని చేరవేయడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

పోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీనివాస్ చాగంటి, డాక్టర్ అన్నపూర్ణ చాగంటి, డాక్టర్ మధు దౌలపల్లి, గురు మహాలక్ష్మి నారాయణ, శివరంజని బతుల, హరికృష్ణ మహర్షి, కృష్ణప్రియ వోగేటి, గురు సంగీత బాలచందర్, గురు శ్రావణి నాగబండి, గురు భారతి అశోక్, రవీనా తుమ్మల, సౌమ్య మడకసిర తమ సూచనలు, ప్రోత్సాహంతో పోటీలకు మరింత మెరుగులు దిద్దారు.

యూత్ కమిటీ సభ్యులు-యుక్త బుంగటావుల,



ఆదిత్య అనంతుని, అద్వైత్ బొందుగుల, తనిష్క కర్రోతు, స్తుతి రాకోతు, పార్ధ కర్రోతు, క్రీషిత నందమూరి, శ్రీవిద్యారెడ్డి కర్ర, ఆర్యన్ పసుపుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి రోజంతా ఎంసీలుగా వ్యవహరించారు. వీరికి కవిత కురుకుండా, కృష్ణ నందమూరి మార్గదర్శకత్వం అందించారు.

ఫొటోగ్రఫీ సేవలు అందించిన విశ్వనాథ్ కొగంటికి, ధ్వని-దృశ్య సేవలు అందించిన రమణ రాకోతుకులకు సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలంకరణల సమన్వయానికి ఆదీ గుప్తా, వేదికను అందించిన భారతీయ టెంపుల్ కమిటీకి సంఘం ధన్యవాదాలు తెలిపింది.

ఈ కార్యక్రమ విజయవంతానికి అధ్యక్షుడు తులసి రామమోహన్‌రావు తల్లూరి, ఉపాధ్యక్షుడు హరీష్ అన్నబత్తిన, కార్యదర్శి సురేష్ బొందుగుల, కోశాధికారి మధు బుడాటి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ చుండూరి, సంయుక్త కోశాధికారి శివ అనంతుని, సభ్యులు కవిత కురుకుండా, సునీత సిద్ధపురెడ్డి, కృష్ణ నందమూరి, విక్రమ్ అర్జుల, సురేష్ యలమర్తి, లవకుమార్ ఐనంపూడి, భాస్కర్ మక్కెన, గౌరి కర్రోతు విశేష కృషి చేశారు.

మే 2న Downing town High School East, 50 Devon Dr, Exton, PAలో జరిగే ఉగాది ఉత్సవాలకు అందరూ హాజరై విజయవంతం చేయాలని సంఘం పిలుపునిచ్చింది.



26న పిట్స్‌బర్గ్‌లో

# చెస్ టోర్నీ

**పిట్స్‌బర్గ్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) పిట్స్‌బర్గ్ చాప్టర్, పిట్స్‌బర్గ్ చెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 'USCF రేటెడ్ చెస్ టోర్నమెంట్ 2026' నిర్వహించనున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఓపెన్‌గా నిర్వహించే ఈ పోటీలు చదరంగంలో ప్రతిభను చాటేందుకు ఒక వేదికగా నిలవనున్నాయి.

తేదీ: ఏప్రిల్ 26 (ఆదివారం).

సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు

వేదిక: 400 Cayuga Cir, Mars, PA.

టోర్నమెంట్ రకం: ఫోర్ రౌండ్ +/30 స్విస్ టోర్నమెంట్

USCF మెంబర్‌షిప్: ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులకు ప్రస్తుత USCF మెంబర్‌షిప్ తప్పనిసరి.

రిజిస్ట్రేషన్ ముగింపు: ఏప్రిల్ 23

ఫీజు: నాట్స్ సభ్యులకు $25, సభ్యులు కాని వారికి $30.

లింక్: natsworld.org/pghchess2026

విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేస్తారు.

ప్రథమ బహుమతి: $100 + ట్రోఫీ.

ద్వితీయ బహుమతి: $75 + ట్రోఫీ.

ఈ కార్యక్రమాన్ని 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి పర్యవేక్షణలో పిట్స్‌బర్గ్ చాప్టర్ ప్రతినిధులు నిర్వహిస్తున్నారు. మరిన్ని వివరాలకు 'నాట్స్' హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చు.

# మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్నారు..క్షమించరు

- టీఎంసీని శిక్షించాలని ప్రధాని మోదీ పిలుపు
- మమతాబెనర్జీపై ఆగ్రహం

బిష్ణుపూర్: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు వీగిపోవడంతో విపక్షాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ కుమ్మక్కై దిగువసభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఓడించిందని, ఇందువల్ల మహిళలకు జరగాల్సిన న్యాయం జరగలేదని విమర్శించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిష్ణుపూర్‌లో ఆదివారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ కలల సాకారం, దేశాభివృద్ధికి భారత రాజకీయాల్లో మహిళలకు మరింత భాగస్వామ్యం కల్పించాలని కేంద్రం కోరుకుంటోందని అన్నారు. అయితే బెంగాల్ తల్లులు, చెల్లెళ్లను టీఎంసీ వంచించిందని ఆరోపించారు. ప్రజలను నిరంతరం దోచుకోవడమే కాకుండా బెంగాల్ మహిళలకు దక్కాల్సిన హక్కులను టీఎంసీ దక్కనీయడం లేదని తప్పుపట్టారు. 'బెంగాల్ మహిళలు 33 శాతం రిజర్వేషన్ కోరుతున్నారు.



ఇందుకు నేను భరోసా కూడా ఇచ్చాను. 2029 నుంచే రిజర్వేషన్ అమలు చేయాలని మహిళల కోరికగా ఉంది. అందుకోసం మేము ప్రయత్నాలు సాగించాం. అయితే తమ మహా జంగిల్‌రాజ్‌ను సవాలు చేస్తారనే కారణంగా మరింత మంది మహిళలు



ఎమ్మెల్యేలు, ఎంపీలు కావడానికి టీఎంసీ ఇష్టపడటం లేదు. 33 శాతం రిజర్వేషన్ మహిళలకు దక్కకుండా కాంగ్రెస్‌తో కలిసి టీఎంసీ కుట్రపూరితంగా అడ్డుకుంది' అని ప్రధాని విమర్శలు గుప్పించారు.

**బెంగాల్‌లో బీజేపీ గెలుపు తథ్యం**

భారతీయ జనతా పార్టీ అంటేనే మహిళా సాధికారత, భద్రతకు కట్టుబడిన పార్టీ అని, ఆ కారణంగానే బీజేపీకి మహిళల నుంచి నిరంతర ఆదరణ లభిస్తోందని మోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, అది తెలిసే ప్రజలను టీఎంసీ బెదిరిస్తోందని విమర్శించారు. 'టీఎంసీ గూండాలు' వెంటనే లొంగిపోవాలని, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాత్రం వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్, టీఎంసీలు గిరిజన వ్యతిరేకులని, 2022 రాష్ట్రపతి ఎన్నికల్లో గిరిజన అభ్యర్థి ద్రౌపది ముర్ముపై అభ్యర్థిని పోటీగా నిలబెట్టారని విమర్శించారు. బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వస్తే పేద మహిళలకు ఉచిత రేషన్ ఇస్తామని, ప్రజల రేషన్‌ను ఎవరూ తన్నుకుపోనీయమని చెప్పారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనున్నాయి.

# శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ అధికారుల అదుపులో అమెరికన్

**- తనిఖీల్లో శాటిలైట్ ఫోన్ ఉన్నట్లు గుర్తింపు**

శ్రీనగర్: శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు వ్యక్తులను భద్రతాధికారులు




ఆదివారంనాడు అదుపులోనికి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో వీరివద్ద శాటిలైట్ ఫోన్ ఉన్నట్టు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరిని అమెరికాలోని మోంటానాకు చెందిన జెఫ్రీ స్కాట్‌గా, మరొకరిని స్థానికుడిగా గుర్తించారు. తదుపరి విచారణ కోసం వీరిని పోలీసులకు అప్పగించారు. తురయా, ఇరిడియం శాటిలైట్ కమ్యూనికేషన్ పరికరాలపై ఇండియాలో కఠినమైన నిషేధం అమలులో ఉంది. ఎవరైనా విదేశీయులు వీటిని తీసుకువస్తే ఎయిర్‌పోర్ట్ కస్టమ్స్ విభాగంలో ముందుగానే సమచారం ఇవ్వాల్సి ఉంటుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి ప్రత్యేక లైసెన్స్ కూడా పొందాలి. అనుమతులు లేకుండా ఈ పరికరాలను కలిగి ఉంటే నిర్బంధం, అరెస్టు చేయడం వంటి చర్యలు తీసుకుంటారు.

## ఏడేళ్ల తర్వాత భారత రక్షణ మంత్రి జర్మనీ పర్యటన

**- ఇరుదేశాల రక్షణ సంబంధాల్లో కీలక మలుపు**

న్యూఢిల్లీ: భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం జర్మనీకి బయలు దేరారు. గత ఏడేళ్లలో ఒక భారత రక్షణ మంత్రి జర్మనీలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. భారత్-జర్మనీల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించడం, పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. బెర్లిన్‌లో జర్మనీ రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ సింగ్ విస్తృతస్థాయి చర్చలు జరపనున్నారు. ఇందులో ప్రాంతీయ భద్రత, ప్రపంచ రాజకీయ పరిణామాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రక్షణ పరికరాల తయారీలో జర్మన్ కంపెనీల పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ముఖ్యంగా సబ్‌మెరైన్ల (జలాంతర్గాముల) తయారీ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మార్పిడిపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. భారత రక్షణ రంగ ఉత్పత్తులకు జర్మనీలో మార్కెట్ సౌకర్యాలను మెరుగు



పరచడంపై దృష్టి పెట్టనున్నారు. ఐరోపాలో భారత్‌కు జర్మనీ అత్యంత ముఖ్యమైన భాగస్వామి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో మారుతున్న ప్రపంచ సమీకరణాల దృష్ట్యా, రక్షణ అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత్ భావిస్తోంది. ఈ క్రమంలో జర్మనీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఉన్న దేశంతో సంబంధాలు మెరుగుపడటం భారత్‌కు ఎంతో కీలకం. ఏడేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ పర్యటన, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, స్థిరత్వం కోసం ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక బంధాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని చెబుతున్నారు.

# పశ్చిమబెంగాల్ మోదీ సుడిగాలి ప్రచారం

- మరమరాల మిక్చర్‌ను రుచిచూసిన ప్రధాని

మేదినిపూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్‌లో ఆదివారం సుడిగాలి ప్రచారం సాగించారు. పురూలియా, ఝూర్‌గ్రామ్, మేదినీపూర్, బిష్ణుపూర్‌లలో వరుస ర్యాలీల్లో పాల్గొన్నారు. ప్రచారానంతరం ఝూర్‌గ్రామ్‌లోని ఒక చిన్న దుకాణంలో రుచిరకమైన మరమరాలు (ఝుల్‌మురిని) తింటూ కొద్దిసేపు అక్కడి స్థానికులతో మమేకమయ్యారు. బెంగాల్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన రుచిరకమైన స్నాక్‌గా ఝుల్‌మురికి పేరుంది. ప్రధానమంత్రి ఝుల్‌మురిని తీసుకునేందుకు దుకాణం వద్ద ఆగడంతో స్థానికులు, ప్రధానంగా మహిళలు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. ప్రధాని వారిని నవ్వుతూ పలకరిస్తూ స్నాక్స్‌ను వారికి కూడా పంచారు. తెల్లటి కుర్తా, డార్క్ బ్లూ కోట్, ఎరుపురంగ



స్కార్ఫ్, దానిపై ఎంబ్రాయిడరీ అల్లికతో ఉన్న బీజేపే గుర్తుతో ఎంతో ఉల్లాసంగా కనిపించారు. పలువురు తమ స్మార్ట్ ఫోన్లతో ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. ఆ క్షణాలను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. నాలుగు ర్యాలీల మధ్యలో రుచికరమైన మరమరాలు తిన్నానని అందులో పేర్కొన్నారు.

# బాణసంచా తయారీ ఫ్యాక్టరీలో పేలుడు

**-తమిళనాడులో 19 మంది మృతి**

విరుధునగర్: తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. సాత్తూరు సమీపంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించి 19 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన వివరాల ప్రకారం, ఫ్యాక్టరీలో కార్మికులు బాణసంచా తయారు చేస్తుండగా రసాయనాలు కలుపుతున్న సమయంలో మంటలు చెలరేగి వరుస పేలుళ్లు సంభవించాయి. పేలుడు ధాటికి ఫ్యాక్టరీలోని పలు గదులు దెబ్బతిన్నాయి. మృతుల్లో పలువురు మహిళా కార్మికులు ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం తెలిసిన వెంటనే



అగ్నిమాపక సిబ్బంది ఘటానా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. క్షతగాత్రులను విరుధునగర్ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. బాణసంచా యూనిట్ గోవంద నల్లూరుకు చెందిన ముత్తు మాణిక్యం అనే వ్యక్తికి చెందినదిగా తెలుస్తోంది. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రులు రామ చంద్రన్, తంగమ్ తెన్నరసును ఆదేశించారు.

## దక్షిణకొరియా అధ్యక్షుడి భారత పర్యటన

న్యూఢిల్లీ: దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ తన మూడురోజుల పర్యటన నిమిత్తం ఆదివారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. పాలం విమానాశ్రయంలో ఆయనకు ఉన్నత స్థాయి దౌత్య వర్గాలు ఘనస్వాగతం పలికాయి. భారత్-దక్షిణ కొరియాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ పర్యటన అత్యంత కీలకంగా మారనుంది. ప్రెసిడెంట్ లీ తన పర్యటనను సోమవారం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌తో భేటీతో ప్రారంభిస్తారు. హోటల్ ఒబెరాయ్‌లో జరిగే ఈ సమావేశంలో ప్రధాని మోదీతో జరగనున్న కీలక చర్చల ఎజెండాను ఖరారు చేయనున్నారు. సోమవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో లీ జే-మ్యూంగ్‌కు అధికారికంగా సైనిక వందనంతో స్వాగతం పలుకుతారు. అనంతరం ఆయన రాజ్‌ఘాట్ సందర్శించి మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తారు. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రక్షణ, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. అనంతరం భారత మండపంలో జరిగే ఇండో-కొరియా బిజినెస్ ఫోరమ్‌లో సుమారు 200 మంది కొరియా పారిశ్రామికవేత్తలతో కలిసి పాల్గొంటారు. సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఆయన సమావేశమవుతారు.

# ఇరాన్ నౌకలకోసం అమెరికా వేట!




హర్మూజ్ జలసంధివద్ద కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్‌ను లొంగదీసుకొనేందుకు అమెరికా మరో వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇరాన్‌కు సంబంధించిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలనే వ్యూహంపై కసరత్తు చేస్తోంది. ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా.. దాని జలరవాణా వ్యవస్థను కూడా దెబ్బతీయాలని భావిస్తోంది. ఇరాన్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసే నౌకలు.. ఇరాన్ చమురును తరలించే ట్యాంకర్లు అమెరికా రాడార్లలోకి రానున్నాయి. దీంతో ఉద్రిక్తతలు పశ్చిమాసియాను దాటి ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశముంది. ఇరాన్ నౌకలు నిన్న నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో ఈ ప్రతిపాదనలు బయటకు రావడం విశేషం. పశ్చిమాసియాకు దూరంగా ఉన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడిచేసి వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని అమెరికా మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యూహం ఇరాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి పెంచుతుందని అమెరికా అంచనా వేస్తోంది. హర్మూజ్‌లో ఇప్పటివరకు అమెరికా 23 నౌకలను అడ్డుకొంది. వీటిల్లో ఆయుధాలు లేదా చమురు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 16 లక్షల బ్యారెళ్ల చమురును విక్రయిస్తోంది. వీటిల్లో అత్యధికంగా చిన్న రిఫైనరీల ద్వారా విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ నౌకలు, కంపెనీలు, వ్యక్తులపై కొత్త ఆంక్షలను కూడా అమల్లోకి తీసుకొచ్చారు.

# బాబ్ అల్ మాండెబ్‌ను మూసేస్తాం

**అమెరికాకు యెమెన్‌లోని హూతీల హెచ్చరిక**

**విధ్వంసంనుంచి వెనక్కి వెళ్లాలని అమెరికాకు సూచన**



అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయడంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం నెలకొంది. ఇప్పుడు సూయజ్ కెనాల్‌కు వెళ్లే మార్గంలోని మరో జలసంధిని మూసివేస్తామని యెమెన్‌లోని హూతీలు హెచ్చరించారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగే చర్యలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొనసాగిస్తే తాము బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించారు. ఒక్కసారి దానిని మూసేస్తే.. తిరిగి తెరిపించడం ప్రపంచంలోని ఏ ఒక్కరికీ సాధ్యంకాదని సనాలోని హూతీ ప్రభుత్వ విదేశాంగ శాఖ ఉప మంత్రి హుస్సేన్ పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి ఆటంకం కలిగించే అన్ని చర్యలను ట్రంప్ ఆపేయాలని హూతీలు హెచ్చరించారు. ఈ విధ్వంసం నుంచి వెనక్కి మళ్లాలని అమెరికాకు సహకరించే దేశాలకు సూచించారు. అదే అందరికీ శ్రేయస్కరమన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ చేసుకున్న ఏకపక్ష కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు అవమానకరమని హిజ్బుల్లా సెక్రటరీ-జనరల్ నయీమ్ అన్నారు. ఏకపక్ష కాల్పుల విరమణకు తమ బృందం కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదన్నారు. 2024లో ఇదేవిధంగా ఆ దేశాన్ని నమ్మితే కాల్పుల విరమణ అమల్లో ఉన్న సమయంలోనే పౌరులపై పెద్దఎత్తున దాడి చేసిందని గుర్తు చేశారు.

మాండెబ్ జలసంధి.. యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తుంది. సూయజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక మార్గం. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌కు మధ్య ద్వారంలా ఇది ఉంది. దీని వెడల్పు దాదాపు 30కి.మీ. మాత్రమే. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకలకు ఇది చాలా కీలక మార్గం. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో 10-12 శాతం దీని ద్వారానే పయనిస్తోంది. ప్రధాన మార్కెట్ల మధ్య ఎల్ఎన్జీ, తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు ఈ జలసంధి గుండా రవాణా అవుతున్నట్టు అంచనా.

## ఇద్దరు భారతీయుల హత్య

**ఇటలీలో కాల్పుల ఘటన..**
**పక్కా ప్రణాళికే అంటున్న పోలీసులు**



ఇటలీలో ఇద్దరు భారతీయులు తూటాలకు బలయ్యారు. ఓ సాయుధుడు జరిపిన కాల్పుల్లో వారు ప్రాణాలు కోల్పోయారు. మృతులను కోవో ప్రాంతానికి చెందిన రాజిందర్ సింగ్ (48), అగ్నాడెల్లోకు చెందిన గుర్మిత్ సింగ్ (48)గా గుర్తించారు. వైశాఖి పండగ సందర్భంగా బెర్గామో ప్రావిన్స్‌లోని కోవో పట్టణంలో ఉన్న ఓ గురుద్వారా నుంచి బయటకు వస్తున్న సమయంలో ఇద్దరిపై కాల్పులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. అనంతరం నిందితుడు ఘటనాస్థలం నుంచి కారులో పారిపోయినట్లు తెలిపింది. ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కాల్పులకు దారితీసిందనే వాదనలు వినిపించినప్పటికీ.. అధికారులు తమ ప్రాథమిక నివేదికలో వాటిని కొట్టిపారేశారు. పక్కా ప్రణాళికతో జరిగిన హత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఘటనా స్థలంనుంచి దాదాపు పది షెల్ కేసింగ్లను స్వాధీనం చేసుకున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తి కూడా గురుద్వారాకు తరచుగా వచ్చే ఓ భారతీయుడేనని ఓ ప్రత్యక్ష సాక్షి స్థానిక మీడియాకు చెప్పారు. కాల్పుల ఘటనలో మూడో వ్యక్తికి కూడా బుల్లెట్లు తాకినట్లు తెలిపారు.

## పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్

## నౌకలపై కాల్పులు: ఇరాన్‌కు భారత్ హెచ్చరిక

హర్మూజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై దాడి తర్వాత ఇరాన్‌ను భారత్ హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలవల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసింది. శనివారం హర్మూజ్ జలసంధిలో ఇరాన్ నౌకాదళం కాల్పులు జరిపిన రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ కాల్పుల ఘటనలో నౌకల్లోని క్యాబిన్ అద్దాలు పగిలినట్టు తెలిపారు. ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. భారతీయ నౌకలు, నావికుల భద్రతను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలోని ఇరాన్ రాయబారిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పిలిపించింది. హర్మూజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరుపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌కు వచ్చే నౌకలకు సురక్షిత ప్రయాణాన్ని త్వరగా పునఃప్రారంభించాలని ఇరాన్ రాయబారిని కోరింది. భారత్ ఆందోళనలను తమ దేశానికి తెలియజేస్తానని ఇరాన్ రాయబారి హామీ ఇచ్చినట్టు సమాచారం.

మరోవైపు భారత నౌకలపై కాల్పుల సంఘటనను ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్‌హకీమ్ ఇలాహి తేలికగా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు తెలియవని ఏఎన్ఐకు చెప్పారు. 'ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. మీరు ప్రస్తావించిన ఈ సంఘటన గురించి నాకు ఏమీ తెలియదు. అంతా సర్దుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమవు తుందని మేం ఆశిస్తున్నాం' అని ఇలాహి అన్నారు.





## భారీ నష్టం ఇరాన్‌కే..!

**ఇప్పటికైనా మాట వినకుంటే ముగింపే: ట్రంప్**

హర్మూజ్ జలసంధిలో పలు నౌకలపై ఇరాన్ దాడులు చేసిందని.. ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. హర్మూజ్ మూసివేతతో ఇరాన్ రోజుకు సుమారు రూ.4,600 కోట్లు (500 మిలియన్ డాలర్లు) నష్టపోతోందన్నారు. అమెరికాకు ఏ నష్టమూ లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల కోసం తమ ప్రతినిధులు సోమవారం పాకిస్థాన్‌కు చేరుకోనున్నట్టు తెలిపారు. 'మేం న్యాయమైన, సహేతు కమైన ఒప్పందాన్ని ఇరాన్ ముందుంచాం. ఆ దేశం దానిని అంగీకరిస్తుందని ఆశిస్తున్నా. లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలను నాశనం చేస్తాం. ఇక మీదట అంత మంచివాడిలా ఉండను. ఇరాన్ యంత్రాంగానికి ముగింపు పలకాల్సిన సమ యం ఆసన్నమైంది' అని ట్రంప్ హెచ్చరించారు. ఇటీ వల పాకిస్థాన్ వేదికగా అమెరికా- ఇరాన్ల మధ్య జరి గిన మొదటి విడత శాంతి చర్చలు విఫలమైన విష యం తెలిసిందే. సుదీర్ఘంగా సాగిన ఈచర్చల్లో ఇరు దేశాలమధ్య ఎలాంటి ఒప్పందమూ కుదరలేదు. ఇరాన్ తమ షరతులు అంగీకరించలేదని అమెరికా ఉపాధ్య క్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. అయితే, అమెరికా అర్థంలేని డిమాండ్లు చేసిందని ఇరాన్ ఆరోపించింది.

## మా హక్కులు హరించే హక్కు మీకెక్కడిది?

**ట్రంప్‌ను సూటిగా ప్రశ్నించిన ఇరాన్ అధ్యక్షుడు**



ఇరాన్‌కు ఉన్న చట్టబద్ధమైన అణు హక్కులను హరించే అధికారం ట్రంప్‌నకు లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ అన్నారు. అణు హక్కులను వినియోగించకూడదని ట్రంప్ తమపై ఆంక్షలు పెడుతున్నారని.. కానీ ఏ నేరానికి ఈ శిక్ష వేయాలనుకుంటున్నారో చెప్పట్లేదన్నారు. ఒక దేశం హక్కులను హరించడానికి ఆయనెవరని ప్రశ్నించారు. యుద్ధాన్ని విస్తరించే ఆలోచన తమకు లేదన్నారు. అదేవిధంగా దేశంలో శాంతి, స్థిరత్వం, భద్రతను పరిరక్షించే బాధ్యత తమపై ఉందన్నారు. అందువల్లే గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించాలని తాము కోరుకుంటున్నామని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అగ్రరాజ్యానికి సూచించారు. అణు ఇంధనాన్ని పరిరక్షించుకోవడం తమ హక్కు అని, దానిపై ఆంక్షలుపెట్టే ఏ దేశమూ ఇరాన్‌పై విజయం సాధించలేదని పెజెష్కియాన్ అన్నారు. యురేనియం శుద్ధిపై అమెరికా పరిమితులు విధించడాన్ని తోసిపుచ్చిన ఆయన.. తమకు ఎవరి అనుమతి అవసరం లేదని వ్యాఖ్యానించారు. టెహ్రాన్ ఎప్పుడూ సొంతంగా ఘర్షణలు ప్రారంభించలేదని.. అలాగే తమ జోలికి ఎవరు వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. కారణం లేకుండా ఇతర దేశాలపై దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు. ఇక, అమెరికాతో రెండో దశ చర్చలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# ఎట్టకేలకు కేకేఆర్ గెలిచేసింది

- ఉత్కంఠ పోరులో రాజస్థాన్‌పై విజయం
- అర్ధసెంచరీతో చెలరేగిన రింకు సింగ్
- టాపార్డర్ విఫలమైనా అద్భుత ప్రదర్శన

ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎట్టకేలకు తొలి విజయాన్ని నమోదు చేసింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఉత్కంఠభరితం గా సాగిన ఈ మ్యాచులో కేకేఆర్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆర్ఆర్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే కేకేఆర్ బ్యాటర్లు ఛేదించారు. 6 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేశారు. టాపార్డర్ విఫలమైనప్పటికీ.. స్టార్ బ్యాటర్ రింకు సింగ్(53) హాఫ్ సెంచరీతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనుకుల్ రాయ్(29)తో కలిసి ఏడో వికెట్‌కు 37 బంతుల్లోనే 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కేకేఆర్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి ఆర్ఆర్‌ను స్వల్ప స్కోరుకే పరిమితం చేశారు. అలవోకగా లక్ష్యాన్ని బాదేయొచ్చు అనుకుంటున్న తరుణంలో టాపార్డర్ ఘోరంగా విఫలమైంది. టిమ్ సీఫర్ట్(0), కెప్టెన అజింక్య రహానె(0), రఘువంశీ(10), రమన్‌దీప్ సింగ్(10) స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్ చేరారు. గ్రీన్(27), పావెల్(23) పర్వాలేదనిపించారు. ఆఖరి లో వచ్చిన రింకు సింగ్(53బి) అదరగొట్టాడు. 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో హాఫ్ సెంచరీ బాదేశాడు. అనుకుల్ రాయ్(29) రాణించాడు. దీంతో కేకేఆర్ విజయం లాంఛనమైంది. ఆర్ఆర్ బౌలర్లలో రవీంద్ర జడేజా 2, ఆర్చర్ 1, బర్గర్ 1, బిష్ణోయ్ 1, యశ్ రాజ్ 1 వికెట్ పడగొట్టారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, కార్తిక్ త్యాగి చెరో మూడు వికెట్లతో చెలరేగి న వేళ.. ఆర్ఆర్ స్వల్ప స్కోరు మాత్రమే చేయగలి గింది. వైభవ్ సూర్యవంశీ(46) తృటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ(46; 28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) టాప్ స్కోరర్. యశస్వి జైస్వాల్(39; 29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లంతా వెను వెంటనే వికెట్లు సమర్పించుకున్నారు. ధ్రువ్ జురెల్(5), రియాన్ పరాగ్(12), ఫెరీరా(7), రవీంద్ర జడేజా(9), జోఫ్రా ఆర్చర్(8), రవి బిష్ణోయ్(0) వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. బ్రిజేశ్ శర్మ(1బి) నాటౌట్‌గా నిలిచాడు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, కార్తిక్ త్యాగి 3, సునీల్ నరైన్ 2 వికెట్లు పడగొట్టారు.





## ఆయుశ్ మాత్రేకు గాయం

- మూడు వారాలు ఆటకు దూరం
- చెన్నై సూపర్‌కింగ్స్‌కు బిగ్‌షాక్

ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. యువ బ్యాటర్ ఆయుశ్ మాత్రే గాయంతో జట్టుకు దూరం కానున్నట్టు తెలుస్తోంది. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచులో ఆయుశ్ గాయంతో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. డబుల్ కోసం పరిగెత్తే సమయంలో తీవ్ర



అసౌకర్యానికి గురయ్యాడు. అంతకుముందే కాలుకు పట్టీ వేసుకుని ఉన్నాడు. అయినప్పటికీ బ్యాటింగ్‌కు దిగాడు. ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్ సమయంలో ఫిజియోల సాయం తీసుకున్నా ఫలితం లేకపోయింది. ఆ తర్వాతి బంతికే ఆయుశ్ ఔటై పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో ఫామ్‌లో ఉన్న బ్యాటర్ గాయం బారిన పడటంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గాయం కారణంగా ఆయుశ్ మాత్రే సుమారు మూడు వారాల పాటు జట్టుకు దూరం కానున్నట్టు సమాచారం. ముంబైలో జరగనున్న టెస్టుల అనంతరం గాయం తీవ్రతపై పూర్తి స్పష్టత రానుంది. అయితే ప్రస్తుతం నొప్పి లేకుండా నడవగలు గుతున్నాడని సమాచారం. దీంతో టోర్నమెంట్ చివరి దశలో తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని సీఎస్కే వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ.. ఆయుశ్ గాయంపై స్పందించాడు. 'ఇది కండరాల గాయం అనిపిస్తోంది. గాయం తీవ్రత ఏంటనేది స్కానింగ్ తీస్తేగానీ చెప్పలేం. మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్ గాయపడటం జట్టుకు పెద్ద లోటు' అని తెలిపారు. ఇప్పటికే జట్టులో కీలక ఆటగాళ్లు గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ మాత్రే గాయం సీఎస్కే ప్లే ఆఫ్ అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా చెన్నై ఆడిన ఆరు మ్యాచుల్లో 2 గెలిచి పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది.

## అగార్కర్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం

- పదవీకాలం పొడిగించే యోచన





బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భవితవ్యంపై గత కొద్ది రోజులుగా తీవ్ర చర్చ నడుస్తోన్న సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది జూన్ నాటికి అతడి పదవీ కాలం ముగియనుంది. అయితే అతడి నేతృత్వంలో టీమిండియా అద్భుత ప్రదర్శనలు చేయడంతో అజిత్ పదవీకాలం పొడగించాలని బీసీసీఐ యోచిస్తోన్నట్లు సమాచారం. అగార్కర్ హయాంలో టీమిండియా మూడు ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. 2024 టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 ప్రపంచ కప్ 2026 ట్రోఫీలను టీమిండియా కైవసం చేసుకుంది. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టులో స్థిరత్వం కోసం అజిత్ అగార్కర్‌నే కొనసాగించాలని బోర్డు నిర్ణయించినట్టు సమాచారం. 'అజిత్ అగార్కర్ హయాంలో టీమిండియాలో అద్భుతమైన మార్పులు వచ్చాయి. పరివర్తన దశను ఎలాంటి ఇబ్బంది లేకుండా దాటేసింది. నిర్భయంగా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటాడనే పేరుంది. అందుకే బోర్డు అతడిని కొనసాగించాలని చూస్తోంది. ఐపీఎల్ సమయంలోనే ఈ విషయంపై బీసీసీఐ ప్రతినిధులు అతడితో చర్చించే అవకాశం ఉంది' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

### సూర్య పరిస్థితేంటో?

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్యను.. రానున్న 2028లో కెప్టెన్‌గానే ఉండనిస్తారా? అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ తర్వాత టీమిండియా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు సూర్య నాయకత్వంలోనే వెళ్లనుంది. ఈ రెండు సిరీస్‌ల్లో నాణ్యమైన ఆటతీరు ప్రదర్శిస్తేనే 2028 ఒలింపిక్స్‌తో పాటు టీ20 ప్రపంచ కప్‌కు అతడే సారథ్యం వహించే అవకాశాలు ఉన్నాయి. ఇక నుంచి ప్రదర్శన ఆధారంగానే ఆయా మెగా ఈవెంట్లకు జట్టు ఎంపిక ఉండబోతోందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

## సన్ రైజర్స్ మ్యాచ్‌లో చేతబడి కలకలం

ఐపీఎల్ 2026లో భాగంగా శనివారం సన్ రైజర్స్ హైదరాబాద్ మూడో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఉప్పల్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో ఎస్ఆర్‌హెచ్ గెలిచింది. నిన్నటి మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ రెండింటిలోనూ అదరగొట్టింది. ఇది ఇలా ఉంటే.. సీఎస్కే ఇన్నింగ్స్ సందర్భంలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. గ్యాలరీలో ఓ వ్యక్తి చేతబడి చేసినట్లు ఉండే వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో ప్రకారం.. చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ శివం దూబే క్రీజులో ఉన్నప్పుడు గ్యాలరీలో ఉన్న ఒక సన్ రైజర్స్ హైదరాబాద్ అభిమాని చేతిలో నిమ్మకాయ పట్టుకున్నాడు. అంతేకాక ఓమ్ భూమ్ భుష్ అన్నట్లుగా మంత్రాలు చదువుతున్నాడు. అతడు మంత్రాలు చదివిన వెంటనే శివమ్ దూబే.. సాకిబ్ హుస్సేన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. దీంతో సదరు అభిమాని సంబరాల్లో మునిగితేలాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ఇది చూసిన నెటిజన్లు భిన్నమైన కామెంట్స్ చేస్తున్నారు.

## అభిషేక్ శర్మ సరికొత్త రికార్డ్

- 20 బంతుల్లోపు అత్యధిక సార్లు అర్ధశతకాలు

టీమిండియా విధ్వంసకర ఓపెనర్, సన్ రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ అభిషేక్ శర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తనదైన ఊచకోత బ్యాటింగ్‌తో పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాక ఎవరికి సాధ్యం కానీ కొన్ని అరుదైన రికార్డులను సైతం తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఫామ్ కోల్పోయిన ఈ పవర్ హిట్టర్, ఐపీఎల్‌లో తిరిగి ఫామ్ అందుకున్నాడు. శనివారం సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టీ20 ఫార్మాట్‌లో 20 బంతుల్లోపే అత్యధిక సార్లు అర్ధ సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అతడు ఆరు సార్లు 20 బంతుల్లోపే హాఫ్ సెంచరీలు చేశాడు. ఓవరాల్‌గా పొట్టి క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఆటగాడూ కనీసం ఐదు సార్లు కూడా 20 బంతుల్లోపు అర్ధ సెంచరీ చేయలేదు. ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్‌గా అభిషేక్ చరిత్రలో నిలిచాడు. ఈ రికార్డుతో పాటు అభిషేక్ ఖాతాలో మరో రికార్డు కూడా చేరింది. అతని టీ20 కెరీర్‌లో 15 అంతకంటే తక్కువ బంతుల్లో నాలుగు సార్లు అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. ఈ ఘనతను సాధించిన ఏకైక ఆటగాడు కూడా అభిషేక్ నిలిచాడు. ఐపీఎల్ 2026లో భాగంగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇది అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ కావడం గమనార్హం. అలానే ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీ చరిత్రలోనే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా కూడా అభిషేక్‌శర్మ రికార్డు క్రియేట్ చేశాడు. ఇదే ఇన్నింగ్స్‌తో 2000 పరుగులు (1192 బంతులు) కూడా పూర్తి చేశాడు.



## కొత్త కథ రాసుకున్నాడట..



టాలీవుడ్ టాలెంటెడ్ హీరోల్లో రామ్ పోతినేని ఒకరు. ఇటీవల ఆంధ్ర కింగ్ తాలుకా సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చిన రామ్.. తరువాతి ప్రాజెక్ట్ కోసం కొత్త స్టెప్ తీసుకుంటున్నట్టు ఆ మధ్య టాక్ వైరలైంది. తన సోదరుడుతోనే కలిసి సినిమా చేయనున్నట్టు వచ్చినా బజ్ ఆసక్తిగా మారగా.. ఇప్పుడు మరో క్రేజీ టాక్ బయటకొచ్చింది. ఎందుకంటే ఈసారి తన సినిమాకి తానే కథ రాసుకున్నాడని తెలుస్తుంది. రామ్ పోతినేని ఈసారి 'లోన్ వుల్ఫ్'గా కనిపిస్తాడట. ఇదే ప్రస్తుతం ఆ సినిమాకి వర్కింగ్ టైటిల్ అన్నట్టు కూడా ఇప్పుడు టాక్. సో రామ్ ఎలాంటి ట్రీట్‌ని ప్లాన్ చేసుకుంటున్నాడో చూడాలి. ఇక ఈ సినిమా దర్శకుడు ఎవరు అనేది మాత్రం ఇంకా ఫైనల్ కావాల్సి ఉంది. మరి కథ ఎలానూ తనదే కాబట్టి డైరెక్షన్‌లోకి కూడా రామ్ దిగుతాడేమో చూడాలి.

## ఇద్దరూ.. మళ్లీ జోడీకడతారా?



మన తెలుగు సినిమా దగ్గర మోస్ట్ సక్సెస్‌ఫుల్ నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్లో సాలిడ్ ప్రాజెక్టులు చేస్తున్నారు. అయితే తన బ్యానర్‌లో ఎన్నో అద్భుతమైన సినిమాలు కల్ట్ క్లాసిక్ చిత్రాలు కూడా తెలుగులో ఉన్నాయి. అలాంటి సినిమాల్లో సెన్సేషనల్ సూపర్ హిట్ లవ్ స్టోరీ సినిమా "నువ్వొస్తానంటే నేనొద్దంటానా" ఒకటి. సిద్ధార్థ్, త్రిష జోడీగా దర్శకుడు ప్రభుదేవా తెరకెక్కించిన సినిమా రికార్డు రన్ తెలుగులో అందుకుంది. మరి ఇందులో ప్రభుదేవా మినహాయిస్తే మళ్ళీ ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా పడే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తుంది. అయితే ఈసారి ఓ కొత్త దర్శకుడు ఈ క్రేజీ కాంబినేషన్‌ని లీడ్ చేయనున్నట్టు టాక్. మరి ఈసారి దిల్ రాజు ఎలాంటి సినిమా తీసుకొస్తారో చూడాలి. ముందుగా దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

## '..పరశురామ' మొదలైంది!




'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత –'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి మరో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్". దీనికి సంబంధించి మోషన్ పోస్టర్‌ను పరశురామ (ఆదివారం) జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది. కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న సినిమాపై భారీ అంచనాలున్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశు రాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక త్రీడీ యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం మరియు మలయాళ భాషల్లో 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## ఆధ్యాత్మిక కలయిక..




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్ఠాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒకనైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలున్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్, సంగీతంపరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఓటీటీ డీల్ రూ.160 కోట్లు!?

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్–2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జూన్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'జైలర్' బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో ఈ సీక్వెల్‌పై మరింతగా అంచనాలు ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ 160కోట్లకు కొనుగోలు చేసిందని తెలిసింది. ఇది ఇప్పటివరకు తమిళ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో రికార్డని, రజనీకాంత్ సినిమాల్లో కూడా అత్యధికమని చెన్నై సినీ వర్గాలంటున్నాయి. చిత్ర నిర్మాణ సంస్థ సన్‌పిక్చర్స్‌తో ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుందని సమాచారం. 'జైలర్' తొలిభాగం దాదాపు 600కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ బాక్సాఫీస్ పర్‌ఫార్మెన్స్‌పై ట్రేడ్ వర్గాలు నమ్మకంగా



ఉన్నాయి. ఈ క్రేజ్ కారణంగానే అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి డిజిటల్ హక్కుల్ని కొనుగోలు చేసిందని అంటున్నారు. ఎస్‌జె సూర్య, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, విజయ్ సేతుపతి అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

## నా గురువుని ఇలా చూస్తాననుకోలేదు

సీతాకోక చిలుక, ఆరాధనలాంటి క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించిన కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు భారతీరాజా. 84 ఏళ్ల ఈ డైరెక్టర్ జనవరిలో శ్వాస సంబంధిత సమస్యతో బాధపడ్డారు. చికిత్స అనంతరం కోలుకుంటున్నారు. ఇప్పుడు ఆయనను కలిసిన నటి రాధికా శరత్‌కుమార్.. సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేశారు. రాధిక నటించిన లేటెస్ట్ హిట్ మూవీ 'తాయ్ కిళవి'పై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలోని నటనకుగానూ రాధికకు జాతీయ అవార్డు వస్తుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ భావోద్వేగ క్షణాలను గుర్తుచేసుకుంటూ.. 'మీ ఆశీర్వాదం.. అవార్డు కన్నా గొప్పది. నా గురువు, నా దర్శకుడు భారతీరాజా. ఆయనను ఇలా చూస్తాననుకోలేదు. కానీ, ఆయనతో మాట్లాడిన క్షణం ఎంతో ప్రత్యేకం. సినిమాపై ఉన్న ప్రేమే ఆయనను ముందుకు నడిపిస్తోంది' అని పేర్కొన్నారు. భారతీరాజా వీల్ చైర్‌లో కూర్చొని కనిపించడంతో.. పలువురు అభిమానులు ఆయన ఆరోగ్యంపై ఆందోళ వ్యక్తం చేశారు. 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయధినిలే'తో దర్శకుడిగా మారారు భారతీరాజా. తన రెండో సినిమా 'కిళక్కే పోగమ్ రైల్'తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారాయన. 2020 తర్వాత దర్శకత్వ బాధ్యతలకు భారతీరాజా పూర్తిగా దూరమయ్యారు.



## పృథ్వీరాజ్‌ను అనుకున్నది అందుకుకాదు..

ధనుష్ హీరోగా దర్శకుడు విఘ్నేశ్ రాజా తెరకెక్కించిన సినిమా 'కర'. ఈ చిత్రం కోసం ముందుగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను హీరోగా అనుకున్నారని కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న డైరెక్టర్.. దీనిపై స్పష్టతనిచ్చారు. పృథ్వీరాజ్‌ను తీసుకోవాలన్నది వాస్తవమేగానీ.. హీరో రోల్‌కు కాదని తెలిపారు. వేరే కీలక పాత్ర కోసం ఆయనను ఎంపిక చేయాలని అనుకున్నాన్నారు. నా గత చిత్రం 'పోర్' తమిళ మూవీ విడుదలైన కొన్ని రోజులకు పృథ్వీరాజ్ సుకుమారన్ నాతో మాట్లాడారు. ఆ పరిచయంతో 'కర'లోని రోల్ కోసం ఆయనను సంప్రదించి.. ఆ పాత్ర తీరుతెన్నులు వివరించా. స్క్రిప్టు కూడా వినిపించా. కంటెంట్ బాగుందని, మూవీ హిట్ అవుతుందని ఆయన చెప్పినప్పటికీ.. రెండు విభిన్న కోణాల్లో సాగే ఆ క్యారెక్టర్ తనకు సెట్ కాదంటూ నటించేందుకు నో చెప్పారు. ఆ తర్వాత మరికొందరు నటులకు ఆ పాత్ర గురించి చెబితే.. అలాంటి ఫీడ్‌బ్యాకే వచ్చింది. దీంతో ఆ రోల్‌పై రీవర్క్ చేసి.. సూరజ్ వెంజరమూడును కాంటాక్ట్ అయ్యా. ఫైనల్‌గా ఆయన యాక్ట్ చేశారని తెలిపారు. పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'కర'లో మమిత బైజు హీరోయిన్. ఈ సినిమా ఏప్రిల్ 30న తెలుగులోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.